ANDHRA BHOOMI Phones: Editorial — 74003
SECUNDERABAD ANDHRA PRADESH Office — 72244

Largest Circulated Telugu Daily Published From The Capital

ఉదయం * * Regd A-309

ఆంధ్రభూమి చందా రేట్లు

	ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
	రు.	రు.	రు.
సంవత్సరానికి	33-00	33-00	40-00
ఆర నంవత్సరానికి	16-50	17-50	21-00
మూడు నెలలకు	8-25	9-25	11-00
ఒక నెలకు	2-75	—	—

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

బ్యాలయిల్ 249 కి.మీ. వరకు	కి.మీ. 18	1-60
కాంటూర్లు 365 కి.మీ. 12 నెలలకు	...	1-20
కంపెనీ పెండర్లు కోట్టు నోటీసులు కి.మీ	...	2-40
కంపెనీ అడ్వాటోపబ్యాపాలు కి.మీ.	...	1-60

వివరాలకు
అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్
"ఆంధ్రభూమి"
సికింద్రాబాద్ (ఆం. ప్ర.)

111503

సంపుటి 6: సంచిక 302 ★ సికిందరాబాద్ 6-8-1966 శనివారం ★ 4 పేజీలు: 8 పైసలు

కనీస బోనస్ నిబంధన సక్రమమైనదేనని సుప్రీంకోర్టు తీర్పు

చట్టంలోని 33, 34, 37 సెక్షన్లు రాజ్యాంగ విరుద్ధమని నిర్ణయం

'హమారీ కహానీ' పాత్య పుస్తకంపై లోక్‌సభలో గలభా

న్యూఢిల్లీ, ఆగస్టు 5 (పి.టి.ఐ)

అత్యంతకరమైన విషయాలు ఉన్న "హమారీ కహానీ" (మన కథ) అనే పాత్యపుస్తకాన్ని ఇంకా నిషేధించలేదని హోమ్‌మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడు లోక్ సభలో ఒప్పుకొన్నారు. హోమ్‌మంత్రి యదార్థాన్ని దాచిపెడుతున్నారంటూ పక్షాలు అవేళపూరిత ధోరణిలో విమర్శించి, అనేపణలు ప్రకటించి, ప్రశ్నలవర్షం కురిపించిన అనంతరం శ్రీ నందా పైవిధంగా చెప్పారు.

కాశ్మీర్ విద్యాశాఖ డైరెక్టరు కార్యాలయంలోకి జాతి విద్రోహ శక్తులు ప్రవేశించాయని పక్షాలు విమర్శించాయి. కాశ్మీర్ రాష్ట్ర విద్యాశాఖ అట్టి పుస్తకాలను దాదా ప్రచురించినవని అన్నారు. జాతి విద్రోహశక్తులపై కఠిన చర్య గైకొనాలని, ఈ "కుట్ర"పై దర్యాప్తు జరపాలని పక్షాలు కోరారు.

పక్షాలు ముప్పావుగంటపేపు నిరసనగా ప్రశ్నలవర్షం కురిపించారు. ఆ పుస్తకాన్ని నిషేధించాలని తక్షణం ఆదేశాలు జారీచేయగలమని శ్రీ నందా హామీ ఇచ్చారు.

కుర్య ముఖ్య స్పీకరు అనేక పర్యాయాలు కోర్యకేసుకొని పక్షాలు క్రమశిక్షణ పాటించాలని విజ్ఞప్తి చేశారు.

అయితే హోమ్‌మంత్రి జాగ్రత్తతో పక్షాలు సంతృప్తి చెందలేదు. అమీదట ప్రశ్నని శ్రీమతి ఇందిరాగాంధీ కోర్యం చేసుకొని మాట్లాడుతూ, ఈ విషయం గురించి ప్రభుత్వం తప్పకుండా దర్యాప్తు జరపగలదని చెప్పారు.

చట్టానికి వెంటనే తగుసవరణలుచేయాలని ప్రభుత్వానికి కార్మిక నాయకుల అభ్యర్థన

న్యూఢిల్లీ, ఆగస్టు 5 (పి.టి.ఐ)

బోనస్ చట్టంలో కనీస బోనస్ చెల్లింపునకు సంబంధించిన నిబంధన రాజ్యాంగ విరుద్ధం కాదని సుప్రీంకోర్టు రాజ్యాంగ వ్యవహారాల బెంచి నేడు ఏకగ్రీవంగా తీరు చెప్పినది.

అయితే ఈ చట్టంలోని 33, 34, 37వ నిబంధనలు రాజ్యాంగంలో 14వ అధికరణకు విరుద్ధంగా ఉన్నాయి కాబట్టి ఈ సెక్షను రద్దుచేసినట్లు రాజ్యాంగవ్యవహారాల బెంచి నేడు ఏకగ్రీవంగా తీర్పు చెప్పినది.

1965 సంవత్సరం మే 29వ తేదీకి పూర్వం ఉన్న బోనస్ వివాదాలకు ఈ చట్టాన్ని వర్తింపజేయడానికి ప్రాతిపదిక సంవత్సరంలో నిరసలాభం బోనస్ చెల్లింపు విషయంలో నిర్ణయించిన రేటును అతరువాత కూడా కొనసాగించడానికి, ఈ చట్టం అమలుచేయడంలో వచ్చే చిక్కులను తొలగించడానికి కొత్త నిబంధనను కేంద్ర ప్రభుత్వం రూపొందించడానికి ఈ నిబంధనలు అవకాశం కల్పిస్తాయి.

33 34 సెక్షను రాజ్యాంగంలోని 14వ అధికరణకు విరుద్ధం కాబట్టి ఈ సెక్షన్లు చెల్లకపోవచ్చు. చట్టాలను రూపొందించే అధికారాన్ని పరిపాలనా యాంత్రాంగానికి దఖలు పరుస్తున్నది కాబట్టి 37 వ సెక్షన్ చెల్లకపోవచ్చు. రాజ్యాంగ వ్యవహారాల బెంచిలో అధిక సంఖ్యాక న్యాయమూర్తులు, కె. యస్. హెగ్డే, జె. సి. షా, యస్. యమ్. సికీ తీర్పు చెప్పారు.

మిగతా ఇరువురు న్యాయమూర్తులు యం. హిదాయతుల్లా వి. రామస్వామి భిన్నాభిప్రాయం ప్రకటిస్తూ తీర్పు చెప్పారు.

బోనస్ చట్టంలో కనీసబోనస్ చెల్లింపు నకు సంబంధించిన నిబంధన పక్షపాతంతో కూడినదికాదనీ, ఈ నిబంధన రాజ్యాంగ విరుద్ధం కాదని సుప్రీంకోర్టు రాజ్యాంగ వ్యవహారాల బెంచి నేడు ఏకగ్రీవంగా తీర్పు చెప్పింది.

అహ్మదాబాద్: సుప్రీంకోర్టు తీర్పు దృష్ట్యా బోనస్ చట్టాన్ని సవరించి, కార్మికులకు న్యాయం చేకూర్చడానికి వెంటనే చర్యలు గైకొనాలని ఐ. యన్. టి. యు. సి అధ్యక్షుడు శ్రీ యస్. ఆర్. బాసవదా నేడు కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

బోనస్ చట్టంలోని 33, 34, 37 నిబంధనలను సుప్రీంకోర్టు రద్దుచేయడం దురదృష్టకరమైన విషయమని శ్రీ బాసవదా నేడు ఇక్కడ చేసిన ప్రతికా ప్రకటనలో పేర్కొన్నారు.

బోనస్ కమిషన్ నివేదికలోమార్పుల ద్వారా కార్మికుల ప్రయోజనాలకు భంగంకలిగే విధంగా, చట్టం రూపొందించే సందర్భంలో ఈ లోపాన్ని సవరిస్తామని మాజీ ప్రధాని హామీ ఇచ్చారనీ చట్టం రూపొందించడంలో ఈ హామీని పాటించారని అయితే ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పు ఫలితంగా, కార్మికులకు నష్టకరమైన పూర్వపు దురదృష్టకర పరిస్థితియే తిరిగి నెలకొనవచ్చని శ్రీ బాసవదా అన్నారు.

కార్మికవర్గానికి ఘనవిజయం

కనీస బోనస్ చెల్లింపు గురించి సుప్రీంకోర్టు తీర్పుపట్ల ఏ.ఐ.టి.యు.సి. నేడు హర్షం ప్రకటించినది.

ఈ తీర్పు "కార్మిక వర్గానికి ఘన విజయమని" ఏ.ఐ.టి.యు.సి. ప్రధాన కార్యాలయం నేడు ఇక్కడ జారీ చేసిన ప్రకటనలో అభివర్ణించినది.

అయితే సుప్రీంకోర్టు రద్దు చేసిన సెక్షన్ ద్వారా కార్మికులకు లభించే సౌకర్యాలను పునరుద్ధరించాలని ఏ.ఐ.టి.యు.సి. నేడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినది.

బోనస్ లెక్కకట్టడానికి లాభం నుండి కేటాయింపు మిగులు మొత్తాన్ని పెంచాలనీ, భారతీయ వ్యాపార సంస్థల విషయంలో ప్రస్తుతం నిర్ణయించిన 60 శాతాన్ని 75 శాతానికి పెంచాలనీ దేశీ కంపెనీలవిషయంలో నిర్ణయించిన 66 శాతాన్ని 80శాతానికి పెంచాలనీ పెట్టుబడిపై అనుమతించినలాభాన్ని 7శాతానికి మూల నిరులపై అనుమతించిన లాభాన్ని 8శాతానికి తగ్గించాలని ఏ.ఐ.టి.యు.సి. సూచించినది.

ఈలోక్కెలను అంగీకరించడంద్వారా బోనస్ చట్టం అమలుకు రావడానికి పూర్వంఉన్న అవార్డులను ఉల్లంఘించాలను పునరుద్ధరించడం ద్వారా ప్రస్తుతం కొన్ని సెక్షన్లను సుప్రీంకోర్టు రద్దు చేయడంవల్ల నిర్వచిన నష్టాన్ని పూరించవచ్చునని అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ సూచించినది.

మిజో విద్రోహులకుశిక్షణ ఇవ్వడం లేదని అయూబ్ బుకాయింపు

లాహోర్, ఆగస్టు 5 (రాయిటర్)

మిజో విద్రోహులకు పాకిస్తాన్ శిక్షణ ఇస్తున్నదనే ఆరోపణ నిజంకాదని ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్ నేడు ఇక్కడ అన్నారు.

మిజో విద్రోహులను భారతీయులే పాకిస్తాన్ పరిపాలనకు తరిమివేస్తుంటే, వారు పాకిస్తాన్‌లో ప్రవేశిస్తున్నారనీ, తాము అలా వచ్చేవారిని శాల్తీవేటంత కఠినాత్ములం కామనీ ఆయన అన్నారు.

'అక్రమ వ్యాపారంచేసే సంస్థపట్ల సుబ్రహ్మణ్యం అనుచిత ఔదార్యం'

మంత్రి చెప్పిన కారణాలు స్పష్టంగా లేవని పబ్లిక్ అకౌంట్స్ కమిటీ విమర్శ

న్యూఢిల్లీ, ఆగస్టు 5 (పి.టి.ఐ)

కేంద్ర మంత్రి సుబ్రహ్మణ్యం తాను ఇనుము, ఉక్కు పరిశ్రమల మంత్రిగా ఉన్నప్పుడు కొన్ని వ్యాపార సంస్థలతో ప్రభుత్వ లావాదేవీలను నిషేధిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను తిరిగి ఆయన వ్యయంగా సవరించడానికి చెప్పిన కారణాలు ఎంత విపరంగా పరిశీలించినా ఇంకా అస్పష్టంగానే ఉన్నాయని పబ్లిక్ అకౌంట్స్ కమిటీ నేడు పార్లమెంటుకు సమర్పించిన నివేదికలో పేర్కొన్నది.

పబ్లిక్ అకౌంట్స్ కమిటీ లోగడ సమర్పించిన నివేదికలో ఈ వ్యవహారంపై వెల్లడించిన అభిప్రాయంపట్ల ఆశ్చర్యం వ్యక్తంచేస్తూ శ్రీ సుబ్రహ్మణ్యం ఇటీవల పార్లమెంటులో చేసిన ప్రకటనను పురస్కరించుకొని పబ్లిక్ అకౌంట్స్ కమిటీ నేడు తిరిగి ఈ వ్యవహారంపై నివేదికను సమర్పించినది.

కేంద్ర ఇనుము, ఉక్కు పరిశ్రమల శాఖ కార్యదర్శి, స్వయంగా శ్రీ సుబ్రహ్మణ్యం నుండి సరికొత్తగా సాక్ష్యాలను సేకరించిన తరువాత ఈ వ్యవహారంపై పబ్లిక్ అకౌంట్స్ కమిటీ నేడు తిరిగి ఒక నివేదికను సమర్పించినది.

పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఎదుట ఈ విధంగా ఒక మంత్రి పాత్యం ఇవ్వడం ఇదే ప్రథమం.

ఇనుము ఉక్కు పరిశ్రమల మంత్రిగా ఉన్న శ్రీ సుబ్రహ్మణ్యంతో అమిత్ చంద్ ప్యారేలాల్ కంపెనీ ప్రతినిధి ఇంటర్వ్యూకు, కొన్ని వ్యాపార సంస్థలతో ప్రభుత్వం లావాదేవీలను నిషేధిస్తూ అంతకు పూర్వం జారీ చేసిన ఉత్తర్వును సవరించడానికి ఏదో ఒక నిబంధన ఉన్నదనీ, విదేశాలనుండి దిగుమతి చేసుకున్న 7 వందల టన్నుల ఉక్కు కొండ ఆమ్మకంలో అక్రమాలు గురించి తెలిసిన తరువాతనే ప్రభుత్వం ఈ నిషేధఉత్తర్వులను జారీచేసినదనీ కాని తరువాత శ్రీ సుబ్రహ్మణ్యం ఈ ఉత్తర్వును సవరించి ఈ వ్యాపార సంస్థపట్ల ఔదార్యం చూపారని ఈ నివేదికలో విమర్శించారు.

"అక్రమ వ్యాపారానికి" ఒడిగట్టిన ఈ వాణిజ్యసంస్థపై ప్రభుత్వం ఎట్టిచర్యగైకొనలేదని. ఉత్తర్వులను సవరించడాన్ని బట్టి భావించవలసి వస్తున్నదని ఈ నివేదికలో వివరించారు.

ఇనుము ఉక్కు పరిశ్రమల మంత్రి తొలుత జారీచేసిన నిషేధాజ్ఞలను తిరిగి తానే ఏ పరిస్థితులలో సవరించవలసివచ్చినదో అమాయ్యంగా ఉన్నదని ఈ నివేదికలో విమర్శించారు.

తొలుత జారీచేసిన ఉత్తర్వుకు అతరువాత జారీచేసిన సవరించిన ఉత్తర్వుకు తేడా ఉన్నదన్న శ్రీ సుబ్రహ్మణ్యం వాదనను పబ్లిక్ అకౌంట్స్ కమిటీ తోసివుచ్చినది.

తాజావార్త

వాషింగ్టన్, ఆగస్టు 5 (పి.టి.ఐ)

ఇండియాతోపాటే విదేశాలకు అమెరికాఇచ్చే గోధుమదాన్యంలో కొంతభాగపు వంతు కొంత పెట్టవలసి వస్తే ఇక్కడ తెలియ వచ్చినది.

కృష్ణానది నీటిమట్టం 12 అడుగులకు పెరుగుదల

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ, ఆగస్టు 5

విజయవాడలో కృష్ణానది వరదల నీటిమట్టం ఈ ఉదయం బారాజ్ వద్ద 12 అడుగుల 4 అంగుళాలు వున్నది గడచిన 12గంటలలో నీటిమట్టం పాలుగు అడుగులు పెరిగింది. నది నీటిమట్టం 12 అడుగులకు చేరగానే నిన్న సాయంత్రం రెండవ హెచ్చరిక చేయడం జరిగింది. దానితో పురుగుదిగువ కృష్ణా, గుంటూరు జిల్లాలలోని పబ్లిక్ వర్క్స్ కాలువ్యాపారాల అధికారులు జాగ్రత్తచర్యలు గైకొన్నారు. కృష్ణా రేగులేటర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ టి. వి. రామచంద్రరావు చెప్పారు.

నది గట్లపొంబడి గస్తీ ఏర్పాట్లు జరిగాయి. కృష్ణానది నీటిమట్టం క్రమేణా పెరుగుతున్నట్టు కర్నూలు నుండి వార్తలు అందాయి. బుధవారంలో ఉర్వతంగా వరదలు వచ్చాయి. ఈ వరద నీటిని కొండవల్లి వద్దవున్న రెగ్యులేటర్ ద్వారా కృష్ణానదిలోకి మళ్ళిస్తున్నారు.

అంతర్జాతీయ పరిస్థితిపై రాజ్యసభ చర్చ

న్యూఢిల్లీ, ఆగస్టు 5 (పి.టి.ఐ)

ఈ నెల 8 9 తేదీలలో రాజ్యసభ అంతర్జాతీయ పరిస్థితిని గురించి చర్చించగలదని విజ్ఞ న్యాయకుడు శ్రీ చాగ్లా నేడు ప్రకటించారు.

కుప్పులపల్లి గ్రామంవద్ద విమానం కూలి ఇద్దరి దుర్మరణం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 5

హైదరాబాద్-నిజామాబాద్ రోడ్డు మార్గంలోని మాసాయిపేట రైల్వేస్టేషన్ కు మూడుమైళ్ళదూరంలోఉన్న కుప్పులపల్లి గ్రామం పరిసరాలలో ఒకవిమానం కూలిపోయిన ఫలితంగా ఇద్దరు వ్యక్తులు మరణించారు.

మరణించిన ఇద్దరిలోనూ ఒకరు విమానం పైలట్ మరొకరు విమానం కూలినతోట పనిచేసుకుంటున్న ఒక స్త్రీ.

మరణించిన స్త్రీ భర్తకు తీవ్రంగా గాయాలు తగిలాయి.

అదే ప్రాంతంలో ఉండిన రెండు ఎద్దులు మంటలలో గాయపడి చనిపోయాయి.

కమిషన్ బహిష్కరణకు ఉద్యోగుల నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 5

కరువు భత్యం విషయంలో పరిశీలన నిమిత్తమైన కేంద్ర గడ్డుర కమిషన్‌ను బహిష్కరించడానికి కేంద్ర ప్రభుత్వోద్యోగులు నిర్ణయించారు. ఈ కమిషన్ నివేదికలోని అంశాలు చాలా పరిమితంగాను లెక్కలోకి చిరంగాను ఉన్నాయని ఈ సందర్భంలో జారీచేసిన ప్రకటనలో చెప్పారు.

సగరంలోని ఖాళీ స్థలాలకు విలువపై ఐదు శాతం పన్ను

కమిషనర్ ప్రకటన: బంజారాహిల్స్ రికార్డుల వ్యవహారంపై కార్పొరేషన్ సమావేశంలో గలభా

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 5

జంటనగరాలలోని ఖాళీ స్థలాలకు, ప్లాట్లకు వాటి పెట్టుబడి విలువనుబట్టి ఐదు శాతం పన్ను ఇక చెల్లించవలసి ఉంటుంది.

నేడు జరిగిన మునిసిపల్ కార్పొరేషన్ సమావేశంలో కమిషనర్ శ్రీ అజిత్‌సింగ్ మాటాడుతూ ఈ సందర్భంలో ఈ సంవత్సరం తొలిపారిగా పన్నుల వసూలుకు ఇదివరకే చర్యలు గైకొన్నామని చెప్పారు.

ఈ లోగా, నగరంలో సర్వేపనులు జరుపుతున్నారని, ఖాళీస్థలాలు ఎవరెవరివో నిర్ణయించడానికి ఈ సర్వే తోడ్పడుతుందని కమిషనర్ చెప్పారు.

ఇక మీదట నగరంలోని స్థలాలక్రయ విక్రయాల రిజిస్ట్రేషన్ జరిగినప్పుడు ఆ వివరాలను మునిసిపల్ కార్పొరేషన్‌కు తెలియపరచడానికి తగిన ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వాన్ని కోరినట్టుకూడా ఆయన చెప్పారు. ఈ సూచనను ఆమోదించారని రిజిస్ట్రేషన్ శాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఈసందర్భంలో సబ్ రిజిస్ట్రార్లకు ఆదేశాలు జారీ చేసారని శ్రీ అజిత్ సింగ్ తెలియ చేసారు.

బంజారాహిల్స్‌లోని స్థలాలకుసంబంధించిన రికార్డుల గురించి ఒక సభ్యుడు అడిగిన ప్రశ్నను పురస్కరించుకొని ప్రతిపక్ష సభ్యులు ప్రశ్నలవర్షం కురిపించినపుడు కమిషనర్ సమాధానాలు చెబుతూ పైవిధంగా ప్రకటించారు.

కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి ఉదేశంలో బంజారాహిల్స్ పూర్వపు మునిసిపాలిటీకు సంబంధించిన రికార్డులన్నిటినీ హైదరాబాద్ జిల్లా కలెక్టరీకు మూడేళ్ళ క్రితం ఇచ్చారని శ్రీ ఇ. వి. పద్మనాభన్ ప్రశ్నకు సమాధానంగా కమిషనర్ చెప్పారు. ఆ రికార్డులను బాపస్ చేయవలసినదిగా కోరుతూ కలెక్టరీకు మూడు కాలుగు ఉత్తరాలు వ్రాశారనీ, కాని ఇంతవరకు రికార్డులు లాలేదని పేర్కొన్నారు.

ఆ రికార్డులను తారుమారు చేస్తున్నారని శ్రీ పద్మనాభన్ ఆరోపించగా, ఆ విధంగా తనకు సమాచారమేమీ లేదని కమిషనర్ అన్నారు.

బంజారాహిల్స్ ప్రాంతంలో గత రెండేళ్ళలో ఎన్ని కొత్త ప్లానులను ఆమోదించారనని శ్రీ దేవేంద్రపురిగోస్వామి ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు సమాధానమివ్వడానికి వ్యవధి అవసరమనికమిషనర్ అన్నారు అనుబంధ ప్రశ్నలకు కమిషనర్ ఇచ్చిన సమాధానాలలో, లేఔట్‌ను ఆమోదించకుండానే కొన్ని పానులను ఆమోదించినట్టు ఒప్పుకున్నారు.

బంజారాహిల్స్ గృహ నిర్మాణ సహకారసంఘం ప్రస్తావనకూడా వచ్చింది. సహకారసంఘం లేఔట్‌ను ఆమోదించారా అని శ్రీ గోస్వామి ప్రశ్నించగా లేఔట్ కార్పొరేషన్ కార్యాలయానికి చేరిందని శ్రీ అజిత్‌సింగ్ అన్నారు. బెటర్‌మెంట్ టాక్స్ విధించడంలో సలుకుబడి కలిగిన కొందరు వ్యక్తులు నియమంలో విచక్షణ చూపినట్టు శ్రీ గోస్వామి పేర్కొనగా పూర్వం ప్రత్యేక మునిసిపాలిటీగాఉన్న బంజారాహిల్స్ ప్రాంతానికి, ఇతర ప్రాంతాలకు మధ్య విచక్షణ చూపడం అవసరమని కమిషనర్ జవాబు చెప్పారు.

బంజారాహిల్స్ ప్రాంతంలోని స్థలాలపై మూడు ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడం పూర్తయ్యేసరికి గంటన్నర పట్టింది. ప్రశ్నోత్తరాల సమయం దాటిపోయినదని కాంగ్రెస్ సభ్యులు కొందరు సూచించగా, ప్రశ్నలను పూర్తి చేయవలసినదేనని ప్రతిపక్ష సభ్యులు పట్టుపట్టారు. కాంగ్రెస్ సభ్యులు అభ్యంతరం తెప్పినమీదట మేయరు ఎత్తి చూపినితరువాతి అంశాన్ని పరిశీలనకు స్వీకరించిన కారణంగా, కొమ్యూనిస్టు సభ్యులు కొందరుఇండిపెండెంట్లు సమావేశమండి

(మగతా 8వ పేజీలో)

ఇందిర, కామరాజ్ సూచించే అభ్యర్థికి ఏకగ్రీవ సమర్థన

ప్రదేశ్ ఎన్నికల కమిటీ ఖాళీ విషయంలో శ్రీ సంజీవరెడ్డి సూచన

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 5

ప్రదేశ్ ఎన్నికల కమిటీలోని ఖాళీని భర్తీ చేయడానికి అభ్యర్థి ఎ. విజయ ఏకగ్రీవంగా జరుగాలన్న తన అభిప్రాయాన్ని కేంద్రరక్షణ మంత్రి శ్రీ పి. సంజీవరెడ్డి నేడు పునరుద్ఘాటించారు.

ఈ చర్య గైకొంటేపక్ష వర్గ ఎన్నికలలో రాష్ట్రంలో కార్యకర్తలవిభజన కారణంగా కాంగ్రెసు వివిధ వర్గాల పరిస్థితుల నెదుర్కొనవలసి రాగలదని ఆయన హెచ్చరించారు.

ఉభయపక్షాల ప్రయోజనాలను కాపాడి కాంగ్రెసు అధ్యక్షుడు, ప్రధాని అభ్యర్థిని మారిస్తే కాంగ్రెసు ఎలాంటి సమస్యలనైనా సమర్థించగలదని ఆయన అన్నారు.

శ్రీ సంజీవరెడ్డి ఢిల్లీనుండి రాగానే పత్రికా విలేకరులతో మాట్లాడుతూ పైవిధంగా అన్నారు.

కాంగ్రెసుఅధ్యక్షుడు, ప్రధాని మాటిమారుపాకు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి అనుకూలంగా ఉన్నారనిచెప్పుకున్నప్పుడు వారి నిర్ణయాన్ని ముఖ్యమంత్రి అంగీకరించడం ఇబ్బందేమీ ఉండకూడదని ఆయన అన్నారు.

"వామట్టుకు కాకు ఏ అంధుడైనా ఒకటే. కాంగ్రెసు అధ్యక్షుడు, ప్రధాని పదవులకు చెందనివ్యక్తిని మనిషి పేరవరినైనా మాచించవచ్చు" అని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

అలాంటివ్యక్తి పేరరినైనా మాచించడానికి ప్రధానిగాని, కాంగ్రెసు అధ్యక్షుడుగాని అంగీకరించారా అని ప్రశ్నించగా వ్యవహారాన్ని జాతీయాధ్యక్షులకు నివేదించాలన్న మాటకాన్ని అంగీకరిస్తే ఎవరినైనా మాచించవలసిందిగా తాను వారిని చెప్పించగలనని ఆయన అన్నారు.

వచ్చే ఎన్నికలలో కాంగ్రెసు సంస్థకు విజయం పాలించాలంటే కాలిప్రతయంలోనే కాలిప్రతిపాదన చేస్తున్నానని చెళ్ళమంటూ ఆందోళనకరమైన జాతీయ పరిస్థితిలో సంస్థ శ్రేయస్సును కాంక్షించే వారంతా ఈ ప్రతిపాదనను సమర్థించగలరని ఆయన అన్నారు. మాటికి 60 స్థానాలు సులభంగా గెలుచు కోగలిగిన స్థితిలోఉండి విశేషాల కారణంగా కాంగ్రెసు విజయావకాశాలను లేకుండా చేస్తున్న పరస్పరోపేక్షలు ఎంత ఉరేగి పుచెంటున్న కొందరు కాంక్షలు దుకాణాలను దోచుకున్నారని ఒక మోటారుకారును తగులబెట్టారని, పోలీసులు ఈ సంఘటన జరిగిన స్థలానికి లేదు గోగాపే లాఠీచార్జి చేసిన తరువాత విద్యార్థులు, పత్రికలు చెదరిపోయినారని. లాఠీచార్జివలితంగా 20మందిగాయపడినారని తెలుస్తున్నది

అబ్దుల్లాతో జయప్రకాశ్ సమావేశం

లాడైకచాల్, ఆగస్టు 5 (పి.టి.ఐ)

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేడిక్కడ షేక్ అబ్దుల్లాను కలుసుకొని, దాదాపు రెండున్నర గంటల పేపు ఆయనతో కలసి ఉన్నారు. అబ్దుల్లాను నిర్బంధించి ఉన్న బంగళాలో ఈ సమావేశం జరిగింది.

తర్వాత మీడియా ప్రతినిధులతో శ్రీ జయప్రకాశ్ మాటాడుతూ కలుసుకోవడం రేపు ఉదయం 10 గంటలకు తాము ఇద్దరూ తిరిగి కలుసుకుంటామన్న విషయం తప్ప, ఇతర విషయాలు చెప్పడానికి నిరాకరించారు.

అబ్దుల్లా నిర్బంధంలో ఉన్న బంగళా చుట్టూ గట్టి బందోబస్తు ఏర్పాటు చేసారు.

దిబ్రూగఢ్‌లో కర్ఫ్యూ

గౌహతి, ఆగస్టు 5 (పి.టి.ఐ)

దిబ్రూగఢ్ పట్టణంలో అల్లరి దుకాణాలు తెరవకపోవడం వేటి మధ్యాహ్నం ఇక్కడ కర్ఫ్యూ విధించారు.

శాంతి భద్రతల పరిరక్షణకు అవసరమైనప్పుడు తోడ్పడడానికి సైన్యాలను సిద్ధంగా ఉంచారు.

పట్టణంలో నిరసనలు, సమావేశాలను నిషేధిస్తూ నిన్న ఉత్తర్వు జారీ చేసారు.

ఈ నిషేధాజ్ఞలను ధిక్కరిస్తూ స్థానిక పాఠశాలల విద్యార్థులు ఊరేగింపు జరపడంతో అల్లరులు ప్రారంభమైనవి.

విద్యార్థులు ఊరేగింపు పట్టణంలోని ముఖ్య వీధులగుండా పోతున్నప్పుడు విద్యార్థులకు వర్తకులకు సంఘర్షణ జరిగినదనీ ఈ ఊరేగింపు వెంటనున్న కొందరు కాలేజీ దుకాణాలను దోచుకున్నారనీ ఒక మోటారుకారును తగులబెట్టారనీ, పోలీసులు ఈ సంఘటన జరిగిన స్థలానికి లేదు గోగాపే లాఠీచార్జి చేసిన తరువాత విద్యార్థులు, పత్రికలు చెదరిపోయినారనీ. లాఠీచార్జివలితంగా 20మందిగాయపడినారని తెలుస్తున్నది

బాంకాక్‌లోని పోలాండ్ వాణిజ్య కార్యాలయం అధిపతి హత్య

బాంకాక్, ఆగస్టు 5 (రాయిటర్)

ఇక్కడి పోలాండ్ వాణిజ్య కార్యాలయం అధిపతి స్టానిస్లాగ్లేడ్‌ను ఇద్దరు అజ్ఞాతవ్యక్తులు కాల్చి చంపారు.

వారుదిగి ఇంట్లో వస్తుండగా గ్లేడ్‌ను ఎవరో కాల్చిచంపినట్టు ఆయన కార్య పోలీసులకు తెలియ జేసారు.

రాష్ట్రకాంగ్రెస్‌లో ఐకమత్య సాధనకు యత్నించగలనని ప్రధాని ఇందిర హామీ

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 5

ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికలసందర్భంలో చర్చించిన భాగాన్ని భర్తీచేయడానికై అభ్యర్థి నిర్ణయం ఏకగ్రీవంగా జరగాలనే ప్రతిపాదనను బలపరచవలసినదిగా రాష్ట్రానికిచెందిన పార్లమెంట్ సభ్యులు నేడు ఢిల్లీలో ప్రధానికి విజ్ఞప్తి చేసారు.

పార్లమెంట్ సభ్యులు శ్రీయుతులు బి. రాజగోపాలరావు, జి. కారాయణ రెడ్డి, ఆర్. వి. జి. కె. రంగారావు, నేడిక్కడ ఒక ప్రకటనచేస్తూ నేటి ఉదయం ఢిల్లీలో ప్రధానిని కలుసుకున్నప్పుడు ఐకమత్య సాధనకు తోడ్పడవలసినదిగా విజ్ఞప్తి చేసారని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్ విదేశీ పర్యటన నుండి తిరిగి వచ్చిన తరువాత ఇందుకు కృషి చేయడానికి అంగీకరించారని చెప్పారు.

రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితులను గూర్చి వారు ప్రధానికి తెలియచేసారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి తన బలం నిలబెట్టుకోవడానికై అవలంబిస్తున్న అభ్యంతరకర పద్ధతులనుగూర్చి కూడా వారు ప్రధానికి వివరించారని ఈ పార్లమెంట్ సభ్యులు చెప్పారు.

"ముఖ్యమంత్రిఅవలంబిస్తున్నపద్ధతుల వల్ల రాగల సాధారణ ఎన్నికలలో కాంగ్రెసుపార్టీ దెబ్బతినగలదని" వారు అన్నారు.

ముఖ్యమంత్రి యీ విధమైన పద్ధతులు అవలంబించరాదని ప్రధాని అన్నారని ప్రకటనపై సంతకాలు చేసి వారు అన్నారు. తాను ఏ పక్షం వహించడలేదని కూడా ప్రధాని చెప్పారని వారు అన్నారు.

ఐకమత్య సాధనకై ప్రధాని కాంగ్రెస్ అధ్యక్షులు కృషి చేయాలని పార్లమెంట్ సభ్యులు అన్నారు

ముఖ్యమంత్రిపై ఆరోపణ

పార్లమెంట్ సభ్యులు శ్రీ బి. రాజగోపాలరావు ఒక ప్రత్యేక ప్రకటన చేస్తూ శ్రీ కాకుళం జిల్లాకు చెందిన పి. సి. పి సభ్యులను ముఖ్యమంత్రి పదవి నేడు తిరిస్తున్నారని ప్రదేశ్ ఎన్నికలసంఘానికారు (ముఖ్యమంత్రి) నిర్ణయించే అభ్యర్థిని బలపరచగలమనిఆశ (ముఖ్యమంత్రి) తయారు చేసిన ప్రకటనపై సంతకాలు చేయవలసి వచ్చినదనీ పదిగా జారీపై పత్రికి చేస్తున్నారని ఆరోపించారు. ఈ సందర్భంలో ముఖ్యమంత్రి తన పేరును ఉపయోగించుకొని పి. సి. పి. సభ్యులను తప్పుదారి పట్టిస్తున్నారని, ముఖ్యమంత్రి యీవిధంగా చేయవలసిన పనిలేదని శ్రీ రాజగోపాలరావు అన్నారు. ముఖ్యమంత్రి తన అభిప్రాయాన్ని వినియోగించి, యీ స్థాయికి దిగజారిపోకూడదని, యీ విషయాన్ని గూర్చి ఎ.ఐ.సి.సి. కూడా తెలియచేసి పూర్తిదర్యాప్తు జరపించవలసినదిగాను, ముఖ్యమంత్రి ఇట్టి చర్యలు మళ్ళీ చేయకుండా అరికట్టవలసినదిగాను కోరగలనని శ్రీ రాజగోపాలరావు తన ప్రకటనలో పేర్కొన్నారు.

విశాఖపట్టణం జిల్లాకు చెందిన మరో పార్లమెంట్ సభ్యులు శ్రీ యం సూర్య

(మిగతా 8వ పేజీలో)

భారత-పాకిస్తాన్‌ల మధ్య విమానరాక పోకలపై చర్చలు

కరాచి, ఆగస్టు 5 (రాయిటర్)

భారత పాకిస్తాన్‌లమధ్య విమానాల రాకపోకలను తిరిగి ప్రారంభించే విషయంపై చర్చలు జరపడానికి ముగ్గురు సభ్యులతో భారత కొరత విమానయాన బృందం ఒకటి నేడు ఇక్కడికి వచ్చినది.

గడచిన సెప్టెంబర్ పోరాటసమయం నుండి ఉభయదేశాలమధ్య విమానాల రాకపోకలు ని

పంచాంగం

శనివారం-ఆగస్టు 6

శ్రీమన్మహామండలేశ్వర శ్రీ రాజా రాజ వామనవత్సర. ఆదిత్యవారం కృష్ణ పంచమి రాత్రి గం. 1.58 నిలవరకు తదుపరి షష్ఠి. ఉత్తరాభాద్ర సాయంత్రం గం. 6-08 నిలవరకు తర్వాత రేవతి. వర్జ్యంలేదు.

దినమంతయు నిర్వయోధారణముగా శుభము. ఉదయము వ్యాపార సంబంధ విషయములకూ సంగీత నాట్య చలన చిత్రరంగ సంబంధ విషయములకూ క్రీడారంగ సంబంధ విషయములకూ ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ శుభము.

మధ్యాహ్న సాయం సమయములు బహిరంగ సభలకూ వ్యాపారపు ఒప్పందములకూ, గృహములో భూములు కొనుగోలుచేయుటకూ ఉద్యోగ ప్రయత్నములకూ బంధు మిత్రుల నుండి సహాయాపేక్షకూ శుభము.

వ్యాపార రంగంలో—మూడు మూడు గింజలు యధాతథముగా మిండును వెండి బంగారములు. ప్రతి జనవరా స్థాకులూ పేర్లు ధర హెచ్చును.

ఆంధ్రభూమి

శనివారం 6, ఆగస్టు 66

ప్రజల సహనానికి మితిమీరిన పరీక్ష

రాజ్యసభలో శ్రీ ఎస్ కె పాటిల్ ప్రసంగిస్తూ, ధరలు, వేతనాలు, స్తంభింప చేయాలని సూచించడం అనేక విధాల విద్దూరంగా ఉంది. రైల్వే సిబ్బంది వేతనాల పరిశీలనకు కమిటీ నియమించాలని కొందరు సభ్యులు అన్నారు గనుక, తన మంత్రిత్వశాఖకు సంబంధించిన అంశం ప్రస్తావించినప్పుడు ప్రభుత్వం పాలసీని చెప్పవలసి వచ్చిందనే పాళు ఉన్నది. ఐనప్పటికీ కేంద్ర వర్గం ఉమ్మడిగా ఆలోచించి ఒకానొక చర్య తీసుకోదలచినప్పుడు. ఆ చర్య వల్ల కోట్లాది సామాన్య, మధ్య తరగతి ప్రజల జీవితం మరింత దుర్భరం కాలోతున్నప్పుడు ఆ చర్యలని మాటను చెప్పవలసిన బాధ్యత ప్రభావితి తప్పితే హోంశాఖ మంత్రిది. అంతే గాని తక్కిన మంత్రులు మొత్తం మంత్రిమండలికి ప్రాతినిధ్యాన్ని తామే గుంజుకుని ఏదో చెప్పి ప్రజలను భయపెట్టడం భావ్యంకాదు.

మంత్రివర్గ సభ్యులకు ప్రధాని ఇందిర మితిమీరిన స్వేచ్ఛనిస్తున్నారు. కాకపోతే ఆ మంత్రి వర్యులే తీసుకుంటూండవచ్చు. రెండింటిలో ఏది జరుగుతున్నా అవాంఛనీయమే.

ఇంతకూ—ప్రభుత్వం ఆలోచిస్తున్నదని పాటిల్ అన్నారేగాని, పాలసీ నిర్ణయ మేదీ జరగలేదుగదా. అందులో ఆక్షేపణీయ మేమున్నదని కొందరు కుశాగ్రబుద్ధులు వాదించవచ్చు. కుతర్క వాదులు మన దేశంలో సమృద్ధిగా ఉన్నారు. ఎట్టి విషమఘట్టంలోనైనా సరే, దేశానికి హాని జరిగే పరిస్థితి వచ్చి విధివాకిట కూర్చున్నా సరే, తమ గొప్పదనం, ప్రత్యేకత్వం, మేధాశక్తి ప్రదర్శించాలనే కండూతి వాళ్లను వదలదు. అందుకనే మనకు రాజాజీలు, ఛోటా రాజాజీలు, జయప్రకాశ్‌లు, ఛోటా జయప్రకాశ్‌లు కొల్లలుగా ఉన్నారు. కేవలం తమ విలక్షణ మేధాశక్తిని ప్రదర్శించడం కోసం దేశంలోని కొన్ని ప్రాంతాలను కోసివేసి శత్రువులకు దానమివ్వడానికి సిద్ధంగా ఉంటారు వీరంతా మన అభినవ శిబిచక్రవర్తులు. ఐతే కొంచెం తేడా ఉంది. శిబిచక్రవర్తి తన మేని కండలు కోసి యిస్తే వీరు దేశం మేని కండలను కోసి యిచ్చేయడానికి సిద్ధంగా ఉన్నారు. తమ సిగపూవు వాడవంతవరకూ, దేశం ఏమైతే వారికేమి?

సరే — శాఖా చంక్రమణాన్ని వదలి శ్రీ పాటిల్ సూచనను పరిశీలించుదాము. నిన్న లేక మొన్న కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీలో పెద్దల గటిగా అభయమిచ్చారు. ధరలను తగ్గించే ప్రయత్నం నేరవేరేక గాని వేతనాలను స్తంభింపచేసే ప్రసక్తి లేదన్నారు.

ఒక్క వారం తిరగకండానే కేంద్ర మంత్రులు తమ అభిప్రాయాన్ని మార్చుకున్నారా? ఎందువల్ల? ఈలోగా ఏం జరిగింది? ప్రభుత్వం యోచిస్తున్నదని శ్రీ పాటిల్ అన్నారు; అంటే, మంత్రివర్గం సమావేశమై సమస్యను చర్చించిందా? ప్రధాని వివరంగా ప్రకటన చేయడం చాలా అవసరం. పాటిల్ గారి పసిడి పలుకులు అందోళన కరంగా ఉన్నాయి.

ధరలు, వేతనాలు, రెండింటినీ ఒక్క ముహూర్తంలో స్తంభింపచేసే శక్తి తమకున్నదని కేంద్రప్రభుత్వం నిజంగా విశ్వసిస్తున్నదా? అందులో సగం శక్తి మాత్రమే వాళ్లకున్నది వేతనాలను స్తంభింపచేయగలరు. ఒక్క కలం పోటుతో ఆపని జరిగిపోతుంది తమ సిబ్బంది వేతనాలు, వివిధ రాష్ట్ర ప్రభుత్వాల సిబ్బంది వేతనాలు, ఒక్కపైసాకూడా పెరగకండా ఒక్క గీత గీసి వేయగలరు. ప్రభుత్వ రంగంలోని పరిశ్రమలుకూడా ఆ పని క్షణంలో చేయగలవు.

పోగా ప్రభుత్వాన్ని వేనోళ్ళ కీర్తిస్తూ, ప్రయివేటు రంగంలోని కంపెనీలు, పారిశ్రామిక యజమానులు, వర్తక వాణిజ్య వర్గాలవారు—అందరూ ప్రభుత్వ సూచనను క్షణం విలంబన లేకండా అమలుజరిపి ఆ పైన పండుగ చేసుకుంటారు.

అంతవరకూ ప్రభుత్వ శాసనం క్షణాలమీద అమలు జరుగుతుంది.

మరి ధరల సంగతేమిటి? అక్కడే చిక్కువస్తుంది ప్రభుత్వం ఎన్ని శాసనాలు చేసినా నిష్ప్రయోజన మవుతాయి వర్తక వాణిజ్యవర్గాలు వాటి వంక చూడవు. ప్రభుత్వంగాని, పాలకవర్గంగాని అంతగా పట్టించుకోదు. వర్తక వాణిజ్య వర్గాలకూ. పాలక వర్గానికి ఉన్న ఆత్మీయత, అన్యోన్య ప్రేమ, జగద్విదితం. అంతేగాక, పాలకవర్గమంటే వేరే ఎక్కడుంది? వర్తక వాణిజ్య వర్గాలు కూడా అందులో భాగమేకదా? అందరూ కలిసి క్షీరనీర న్యాయంగా కలిసిపోయి పరస్పర మైత్రితో జీవిస్తున్నప్పుడు. శాసించేవారెవరు? శాసింపబడేవారెవరు? ప్రభుత్వ యంత్రాంగంలోనివారి సంగతి సరేసరి. హరిహర భేదాన్ని పాటించడం కేవలం అజ్ఞానమనీ, హరిహరుల కలయికయే పాలకవర్గమనీ గ్రహించినవారై, అద్వైతాన్ని ఆరాధించి హాయిగా ఉన్నారు. యంత్రాంగంలో బడుగు సిబ్బందియే అధికంగా ఉన్నది నిజమే; వాళ్ళ చేతుల్లో ఏముంది? "జీవన్ భద్రాణీ పళ్యతి"—అనే సూత్రాన్ను సరించి ఏదో విధంగా కాలక్షేపం చేయడంతప్ప వారికి మార్గాంతరం లేదు.

ఇంతకూ-ధరల సరీకరణ అంటే—ఎప్పటి ధరలు? రూపాయి డీవాల్యుయేషన్ తర్వాత అమాంతం పెరిగిపోయిన ధరలా? అవి దుర్భరమైన స్థాయికి చేరుకున్నాయి. అనుదినం పెరుగుతున్నాయి. వాటిని స్తంభింపచేస్తామనడంలో అర్థంలేకపోగా, ప్రజల పట్ల తీవ్రమైన అపచారమది ప్రభుత్వ ఉద్దేశం అదేఅయితే, అలజడి బయలుదేరితీరుతుంది

రూపాయి విలువను-అనగా కొనుగోలుశక్తిని-67 శాతం కోసివేసి ధరలను అమాంతం 80 శాతం వరకూ పెంచి. ఆ స్థితిలో ధరలను స్థిరీకరిస్తామని చెప్పడం నిజంగా క్రూరం. కనీసం డీవాల్యుయేషన్‌కు పూర్వం స్థాయికి ధరలను తగ్గించగల్గిన వాడుగాని, వేతనాలను స్తంభింపచేసే ఆలోచనకు దిగడానికి కూడా ప్రభుత్వానికి నైతికంగా అర్హత లేదు.

ఆర్థికదుస్థితిని చేజేతులారా తెచ్చిపెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం, దానిని చక్కబరచడమెలాగో తెలియక, యింకా యింకా తప్పిదాలు చేస్తే త్వరలోనే పళ్ళాత్తాపం పడవలసివస్తుంది ఇప్పటికే ప్రజలు అన్నివిధాలా విసుగు చెందిపోయారు. వాళ్ళ సహనాన్ని చివరిదాకా పరీక్షించడం పాలకవర్గానికే కాక, దేశానికి కూడా హానికరం. ప్రధాని ఇందిర యిప్పటికైనా మేలుకోవడం అత్యవసరం.

భిలాయ్ కర్మాగార యాజమాన్యంలో మంత్రి కుమారుని జోక్యం

రాజ్యసభలో సభ్యుని ఆరోపణ

న్యూఢిల్లీ, ఆగస్టు 5 (యు.ఎన్.ఐ)

భిలాయ్ ఉక్కు కర్మాగారంలో అసిస్టెంటు ఫోర్మెన్‌గా పనిచేస్తున్న కేంద్ర ఇనుము ఉక్కు శాఖల మంత్రి కుమార్తు సంస్థ జనరల్ మేనేజర్‌తో లాలూచీ అయి సిబ్బంది ప్రమోషన్లు పదినుండి తొలగింపు మొదలైన విషయాలలో పక్షపాతం చేస్తున్నట్లు ఎస్. ఎస్. వెస్థ్యుడు శ్రీ రాజ్ నారాయణ్ రాజ్యసభలో ఆరోపించారు.

సభాధ్యక్షుడు చేసిన విజ్ఞప్తులను సైతము లెక్కచేయకుండా శ్రీ రాజ్ నారాయణ్ మంత్రిని పేరుపెట్టి సంబోధిస్తూ మంత్రికుమారుడు మొదట ఒక చార్జిమెమోగా ప్రవేశించిన తర్వాత ప్రమోషన్ పొందాడన్నారు.

ఒక మంత్రిగావున్న వ్యక్తికి ఇదిదురదృష్టకరమన్న అభిప్రాయాన్ని శ్రీ టి. యస్ సింగ్ వ్యక్తం చేశారు. అలాంటి వ్యక్తిని శాసనసభయనలన్నారు శ్రీ నారాయణ్ చేసినఆరోపణ వ్యక్తిని. అప్రతిష్ఠపాలు చేయడమేనని ఆయన అన్నారు.

శ్రీ సింగ్ ఉద్రేకంగా మాట్లాడుతూ చిన్నతనంనుండి తనకు పరిచితులైన ప్రజలనుండి ఈమాదిరి ఆరోపణలువినడం అత్యంత బాధాకరమైన అనుభవాలలో ఒకటి అనిలన్నారు. తనజీవితానికి సంబంధించిన అన్నివిషయాలు బహిర్గతమైనా పేనని ఆయన చెప్పారు.

మంత్రిగావున్న ఆయన కుమారుడు 1957 లో భిలాయ్‌లో ఉద్యోగానికి చేరి ఎనిమిదేళ్ళ అనంతరం ప్రమోషన్ పొందారు అప్పుడు ఆయన మంత్రిగా లేరు. శ్రీ రాజ్ నారాయణ్ కుమారుడు చెప్పకోవాలని కొందరు కాంగ్రెస్ సభ్యులు కోరారు శ్రీ రాజ్ నారాయణ్ మాటాడటానికి సభాధ్యక్షుడు అనుమతి ఇవ్వకుండా మరో అంశాన్ని తీసుకొన్నారు.

నగరాలలో సహజ అభివృద్ధి పథకాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 5

వేర్వేరు రాష్ట్రాలలోనూ పట్టణాలూ నగరాలలోనూ కొద్దిపట్టున సమాజాభివృద్ధి పథకాలను ప్రారంభించే విషయంలో ఇంతవరకు జరిగిన పనిని మొన్న సాయంకాలం పార్లియాలు భవనంలో సమన్వయ సంఘం రెండవ సారిగా సమావేశమైనప్పుడు ఆరోగ్యశాఖ ఉపమంత్రి శ్రీ బి ఎస్ మూర్తి సమీక్షించారు. వివిధ ఇచ్ఛాదనవర్గాల ప్రతినిధులూ, ప్రభుత్వంలో విద్యాసాంఘికశాస్త్రాలు సమాజాభివృద్ధి సహకార మంత్రిత్వశాఖల తరపున ప్రతినిధులూ ఈసమావేశంలో పాల్గొన్నారు. స్థానికంగా వారికిహారే చొరవ చేసుకునేట్టు చూడడంద్వారా పట్టణాల నగరాల జనాభా మనఃప్రవృత్తిలో మార్పుతెచ్చేందుకు ఆయా పురపాలక సంఘాల లేదా నగరపాలకసంస్థలూ ప్రభుత్వమూయిచ్చే సంపూర్ణ సహకారంతో పట్టణప్రాంతాలలో జీవనస్థితి గతులను మెరుగు పరచడానికిగాను, కొద్దిఎత్తున ఈ సమాజాభివృద్ధి పథకాలను చేపడతమంటూ జరిగింది.

శ్రీ వి యస్. మూర్తి సమ ప్రారంభోపన్యాసంలో ఇలాంటి ప్రాజెక్టులు జరవెయ్యింటని భారత ప్రభుత్వం నిరుడు ఆమోదించినప్పటికీ చాలా రాష్ట్రాలు ఈ కార్యక్రమంలో సమర్థ ఉత్సాహాన్ని కనబరచకపోవటానికి. ఇంతవరకూ ను మూడు వందమూడింటిని మాత్రమే ప్రారంభించటానికి వీలయిందని చెప్పారు. ఇంతవరకూ ఆమోదించిన ప్రాజెక్టులవిషయంలో పని సమాంతరంగా జరుగుతున్నదో అంతకూ వేళాపాళా లేని కొన్నిటిని ప్రారంభించే సంగతి ఆలోచించాలనే ప్రభుత్వం నిశ్చయించిందన్నారు. కొద్ది ఎత్తున ప్రారంభించిన పథకాల ద్వారా గడించిన అనుభవం వల్ల పూర్తి ప్రయోజనం పొందేందుకు వీలుగా పరిశోధనలు జరిపి అదినుండే పని బాగోగులను అంచనా కట్టేందుకై ఆరోగ్యమంత్రిత్వ శాఖలో ఒక ప్రత్యేక విభాగంఏర్పాటుయిందని కూడా మంత్రి శ్రీ వి యస్, మూర్తి తెలియచేశారు.

అల్లాదుర్గం విద్యార్థి సంఘం

అల్లాదుర్గం, ఆగస్టు 5

అల్లాదుర్గంలోని జిల్లా పరిషత్తు హైస్కూలు విద్యార్థి సంఘ కార్యవర్గానికి కే.ఇల్లాయిలీ హెడ్ మాస్టర్ అధ్యక్షతలో జరిగిన ఎన్నికలలో ఈదిగువ వారు ఎన్నికైనారు,

అధ్యక్షుడు కె వంగారెడ్డి. కార్యదర్శి ఎస్. కామయ్య, సహాయ కార్యదర్శి కె. నారాయణ.

అహమదాబాద్ అరెస్టులపై పరిశీలన

రాజ్యసభ చైర్మన్ ఆదేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 4 (పి టి ఐ)

అహమదాబాద్‌లో శ్రీ ఇందూలాల్ యాజ్ఞిక్ సభ్యులను అరెస్టుచేయడం పట్ల సభ్యులు తీవ్రమైన నిరసన వ్యక్తం చేసిన కారణంగా ఆ విషయాన్ని పరిశీలించి, చేయగలిగినదేమైనా ఉంటే చేయవలసినదని రాజ్యసభ చైర్మన్ డాక్టర్ జాకీర్ హుసేన్ నేడు ప్రభుత్వాన్ని అడిగారు.

పార్లమెంట్ సభ్యుని, నగర మేయర్‌ను ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం కింద అరెస్టు చేసినప్పుడు కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకుండా ఉండడానికి వీలు లేదనీ రక్షణనిబంధనలను వినియోగించడం అరిగదనే ప్రభుత్వ హామీకి అది విరుద్ధమని శ్రీ భూపేష్‌గుప్తా అనగా స్వీకర్ పై విధంగా ఆదేశించారు,

"హాట్నా ఇండ్" ఉద్యమాన్ని అణచివేయడానికై కాంగ్రెస్ పేవాదళ కార్యకర్తలు రూపంలో రేపటి నుండి బీహార్‌కు "గూండాలను" పంపుతున్న విషయాన్ని ప్రభుత్వం గమనించాలని శ్రీ రాజ్ నారాయణ్ (ఎస్.ఎస్.పి) కోరారు.

చైనా, పాకిస్తాన్‌లకు తోడ్పడే ఉద్దేశంతో కమ్యూనిస్టు, సంయుక్త సోషలిస్టుపార్టీలు "ఇండ్" ఉద్యమాలు జరుపుతున్నాయనే బీహార్ ముఖ్యమంత్రి ప్రకటన "ఘోరమైన నిందా ప్రచారమని శ్రీ భూపేష్‌గుప్తా అన్నారు

ముఖ్యమంత్రి ప్రకటన వాస్తవమైనదనాని శ్రీ అబిద్ అలీ (కాం)అన్నారు

కళాకారులను ఎన్నిక చేయటానికికొత్త సంఘం యేర్పాటు

న్యూఢిల్లీ, ఆగస్టు 5

ప్రభుత్వ భవనాలను అలంకరించేందుకు కళాకారులను ఎన్నిక చేయటానికిగాను యేర్పాటు చేయబడిన సంఘాన్ని గృహాలు నిర్మాణాలు నగరాభివృద్ధి కేంద్ర మంత్రిత్వశాఖ తిరిగి ఏర్పాటు చేసింది ఈ సంఘానికి అధ్యక్షుడైన శ్రీ ధర్మపిరను ఖజానాకు గవర్నరుగా నియమించడంతో ఈ సంఘాన్ని తిరిగి ఏర్పాటు చేయవలసిన అవసరం యేర్పడింది

కొత్తగా యేర్పాటు చేయబడిన సంఘానికి గృహాలు నిర్మాణాలు నగరాభివృద్ధి కేంద్ర మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ పేరుమ్ కృష్ణన్ అధ్యక్షుడు. డిల్లీ చీఫ్ కమిషనర్ శ్రీ ఎస్ ఝా చండీమఖ్ చీఫ్ ఎడ్మినిస్ట్రేటర్ డాక్టర్ ఎల్. ఎస్. రంగా. న్యూఢిల్లీలో లలిత కళా అకాడమీ అధ్యక్షుడు డాక్టర్ ముల్కరాజ్ ఆనంద్ ఈ సంఘంలో సభ్యులు గృహాలు నిర్మాణాలు నగరాభివృద్ధి కేంద్ర మంత్రిత్వశాఖల అండర్ సెక్రటరీ శ్రీ ఎస్. ఎస్. బెనర్జీ ఈ సంఘానికి కార్యదర్శి.

భవనాలను అలంకరించటానికి సంబంధించిన ప్రతిపాదనలను పర్చి చేసందర్భాలలో అభ్యర్థనలకు రూపకల్పన చేసిన శిల్పులను ఈ సంఘంలో సభ్యులుగా చేర్చుకుంటారు.

15న బొంబాయిలో వామపక్షాల నిరసన సభ

బొంబాయి ఆగస్టు 4 (పి టి ఐ)

ప్రభుత్వం అమరిస్తున్న ప్రణాళిక వ్యతిరేక విధానాలపట నిరసన వ్యక్తం చేయడానికి చర్యలు గైకొనే విషయాన్ని పరిశీలించే నిమిత్తం స్వాతంత్ర్యదిన వార్షికోత్సవమైన ఈనెల 15వ తేదీ సమావేశాలు కార్మికసంఘాలూ ఒక నిరసన ఊరేగింపునన్నట్టు నేడు ఇక్కడ ప్రకటించారు.

బొంబాయిబంద్ ఉద్యమ నిర్వహణకు కూడా ఆ సభ విజ్ఞప్తి చేస్తుంది. ఈనెల ఆఖరువారంలో 'బొంబాయి బంద్' జరుగుతుందని ఎ. ఎస్. పి. జాయకుడు శ్రీ జార్జ్ ఫెర్నాండెజ్ శ్రీ దుమే ప్రకటించారు.

ధరల పెరుగుదలను అరికట్టడాన్ని గురించికూడా ఆ సభ చర్చిస్తుంది.

గుజరాత్ ప్రభుత్వం వలెనే మహారాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రతిపత్తి వాయిదాలను అరెస్టుచేస్తే బొంబాయి పారిశ్రామికవర్గం మరింత సమర్థవంతంగా పోరాడుతుందని వారు హెచ్చరించారు.

అతివాద కమ్యూనిస్ట్ పార్టీ ఎన్నికల ప్రణాళిక

వచ్చే నెలలో ముసాయిదాపై

పోలిట్ బ్యూరో చర్చ

న్యూఢిల్లీ, ఆగస్టు 4 (పి.టి.ఐ)

ఎన్నికల ప్రణాళిక ముసాయిదాను పరిశీలించే నిమిత్తం అక్టోబరు మొదటి వారంలో అతివాద కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ పంజాబ్‌లో సమావేశమవుతుంది

వచ్చే నెల 7వ తేదీ నుండి 9వ తేదీ వరకూ పోలిట్ బ్యూరో ఢిల్లీలో సమావేశమై ముసాయిదాపై చర్చ జరుపుతుంది.

కేంద్ర కమిటీ సభ్యులు ఢిల్లీలో ఏర్పాటు చేయాలని పోలిట్ బ్యూరో నిర్ణయించింది ఆ కార్యాలయానికి సంబంధించిన కార్యక్రమాన్ని శ్రీ మాకినేని బసవపున్నయ్య చూస్తారు.

వారికార్యక్రమంపై కేంద్రస్థాయిలో పాఠశాల నిర్వహించాలని కూడా నిర్ణయించారు.

కంట్రోల్ కమిషన్‌కు కెనడా విజ్ఞప్తి

ఒటావా, ఆగస్టు 5 (ఎ.ఎఫ్.పి)

ఉత్తర-దక్షిణ వియత్నాముల మధ్య గల నిస్సైనికీకరణ మండలంద్వారా ఉత్తర వియత్నామ్ సైనికులను అయుధాలను దక్షిణ వియత్నామ్‌కు చేరవేస్తున్నదనే ఆరోపణపై పరిశీలన జరుపవలసినదిగా ఇండోచైనా పారిశీలన అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్‌ను కెనడా కోరినది.

వియత్నాంగ్ దళాలకోసం తన నిస్సైనికీకరణ మండలంలో పెద్ద పెట్టున ఆయుధాలు దాచిపెట్టారని అమెరికా ఆరోపిస్తున్నది

కెనడా అభ్యర్థనకు ఇండియా అంగీకరించినదని ఐక్య పోలండ్ వ్యతిరేకిస్తున్నదని తెలుస్తున్నది

అర్హులైన డాక్టర్లే ఆపరేషన్లు చేయాలని చట్టం చేసే యోచన

న్యూఢిల్లీ, ఆగస్టు 5 (పి టి. ఐ)

అధునాతన వైద్య విభాగంలో అర్హత సంపాదించిన వారు తప్ప తక్కినవారు సర్జికల్ ఆపరేషన్లు చేయడానికి వీలు లేకుండా చట్టరీత్యా ఆంక్షలు విధించాలని కేంద్ర ఆరోగ్య శాఖ పరిశీలిస్తున్నది.

అర్హతలేని డిగ్రీ తీసికొనారు కూడా ఆపరేషన్లు చేస్తున్నారన్న ఆరోపణకై ఆరోగ్య మంత్రిత్వశాఖపై చర్య గైకొంటున్నది.

భారతదేశానికి చెందిన సరుకుల విడుదలకు పాక్ విముఖతపట్ల నిరసన

లోక్‌సభలో సభ్యుల ప్రశ్నా పరంపర

న్యూఢిల్లీ, ఆగస్టు 5 (పి టి ఐ)

గత సెప్టెంబర్ పోరాట సమయంలో స్వాధీనపరచుకొన్న పాక్ సరుకులను స్నేహపూర్వకంగా అభినందిస్తూ భారత తన కైనా విడుదలచేయగల్గితే పాకిస్తాన్ ప్రదుడ్డాం అటి చర్యను గైకొనకపోవటాన్ని పార్లమెంటులో నేడు విలువైన సభ్యులు విమర్శించారు

డాక్టర్ యల్. యస్. సింఘ్వి శ్రీ యస్. ఆర్. కార్కర్ ఈ విషయాన్ని ప్రస్తావించారు.

వాణిజ్యమంత్రి శ్రీ మనుభాయ్ షా సమాధానం చెబుతూ భారత దేశం తాష్కెంట్ ఒప్పందం లక్ష్యాన్ని తుదతప్పకుండా పాటిస్తున్నదనీ దానికి గైకొనే చర్యలన్నిటినీ మన జాతీయ విధానంగా భావించాలనీ వివరించారు.

భారతకు చెందిన కొన్ని సరుకుల విడుదలకు పాకిస్తాన్ చర్యలు గైకొన్నదని అయితే తాము స్వాధీనపరచుకొన్న సరుకుల విడుదల విషయంలో మాత్రం ఎటి చర్యనూ గైకొనలేదనీ ఆయన పేర్కొన్నారు.

భారత దేశం: ఇంతవరకు పదునొక్కర కోట్ల రూపాయల సరుకులను విడుదల చేసినదని ఆయన అన్నారు.

ఈ విషయంలో ప్రభుత్వం గైకొనే చర్యలేమిటేమిటని డాక్టర్ సింఘ్వి ప్రశ్నించారు.

భారత ప్రభుత్వం ఈ విషయంలో ఊరుకోలేదని దౌత్యమార్గాల ద్వారా యత్నిస్తున్నామని విదేశ సహాయంగా వచ్చిన 9కోట్ల 81 లక్షల రూపాయల సరుకులకు విడుదల చేయటానికి పాకిస్తాన్ సమ్మతించినదనీ శ్రీ షా వివరించారు

ఇటీవల పోలియో వ్యాధిని కలుపుకొన్నప్పుడు తాష్కెంట్ ఒప్పందాన్ని పాకిస్తాన్ చిత్తశుద్ధితో అమలుపరచ

వాణిజ్యభూమి

నగర స్టాక్ మార్కెట్‌లో ఆజమ్‌జాహిమిల్స్, ఆల్విన్ మెటల్స్ పేర్లధర పెరుగుదల

హైదరాబాద్, ఆగస్టు 5

నేడు హైదరాబాదుస్టాక్ ఎక్స్ఛేంజీలో వ్యాపారం కొంచెం చురుకుగా జరిగి ప్రముఖ స్టాక్ స్టయిల్ కంపెనీ ఆజమ్ జాహిమిల్స్ ఆల్విన్ మెటల్స్ షాటాలధరలలో పెరుగుదల ధోరణి కనబడింది.

ఈ వారంలో రెండవ సారి ఆజమ్ జాహిమిల్స్ షాటాలధర నేడు 2.00 పెరిగి 48-00వద్ద ముగిసింది.

ఇంజనీరింగ్స్‌లో ఆల్విన్ మెటల్స్ షాటాలధర చాలా రోజుల తర్వాత 12 పైసలు పెరిగి 11-87వద్ద ముగిసింది.

మిగిలిన అన్నిరకం కంపెనీషాటాలధరలు స్థిరంగా ముగింపు ధరల స్థాయిలో నే ఉన్నాయి.

ముగింపు ధరలు (ఆగస్టు 5)

ఆర్డినరీ షాటాల జాబితా:- టెక్ స్టయిల్స్: ఆజమ్‌జాహిమిల్స్ 48-00 డి. పి. ఆర్. మిల్స్ 72-50, ఎమ్. ఎస్. టి. 1-37, పిరోజ్ మిల్స్ 6-37. ఉస్మాన్ జాహిమిల్స్ 85-00, సూర్యలక్ష్మి 10-00, ఎమ్మిగనూర్ స్పిన్నింగ్ 100-00, తెలంగాణా స్పిన్నింగ్ 10-00, కెన్‌గన్ టెక్ స్టయిల్స్ 100-00 స్పిన్నింగ్ 7-50ఆంధ్రాషాటన్ 100-00 పేపర్స్:- విజ్జూర్ పేపర్ 12-12 సుగర్స్:- నిజామ్‌సుగర్ 50-00.

కెమికల్స్:- కెమికల్ అండ్ ఫార్మ్ యూటికల్స్ 15-00, కెమికల్ పెర్టిలైజర్స్ 7-37, బయోకెమికల్ అండ్ సింథెటిక్స్ 4-40, కోరమాండల్ పెర్టిలైజర్స్ 10-12.

మిశ్రమజాబితా:- మంగళేడి కాలరీస్ 8-40, పటేర్ సుల్తాన్ 57-00, తుంగభద్రా ఇండస్ట్రీస్ 11-50, రోలర్ ఫ్లోర్ 5-75 హైదరాబాదుఆక్సిజన్ సిమెంట్స్ 58-00 హైదరాబాదు టొబాకో 12-00, వస్త్రం సిమెంట్స్ 92-00, ఇండియన్ టెలిఫోన్ కేబుల్స్ 98-50,ఇండియన్ టెలిఫోన్ కాంతశాగంతెల్పించబడి 50-00. ఆటో స్టీల్ బిల్డింగ్ 45-00, ఉషా రిఫ్రజిరేషన్ 10-00.

ఇంజనీరింగ్స్:- ఆల్విన్ మెటల్స్ 11-87, మోపెడ్స్ ఇండియా 10-00 అజంతాకాంద్రి 10-00.

సిగరెట్ మేంటి కెమ్యూరిటీలు:-ఆంధ్ర ప్రదేశ్ రుణాలు 4 3/4 శాతం (1976) 88-00 41/2శాతం(1974)88-00 41/4 శాతం (1970) 88-00, 4 1/4 శాతం (1972) 88-00 4 శాతం [1967] 94-00 [1968] 94-00, 4 శాతం [1919] 92-00. 4 శాతం [1971] 86-00, 5 1/2శాతం [1977 98-00.

హైదరాబాదు స్టేట్ రుణాలు 4 శాతం (1967) 97-00; (1968) 97-00.

ఆంధ్రప్రదేశ్ కాష్ట్రీ విద్యుచ్ఛక్తి కాంక్లు 4 1/4 శాతం (1970) 92-00 13/4 శాతం (1975) 94-00 5 శాతం (1976) 98-00.

పవర్ కెప్ షాటాల జాబితా.-

నిజామ్ సుగర్స్ 5 శాతం 17-58, నిజామ్ సుగర్స్ 4 శాతం 14-02. విజ్జూర్ పేపర్ 6 శాతం 81-00, వజీర్ సుల్తాన్ 7 శాతం 82-00 పి. కే. పి. ఎల్ 6 శాతం 125-00 సత్యమ్‌సిమెంట్ 9.3 శాతం 92-55 ఎమ్మిగనూర్ స్పిన్నింగ్ 9.3 శాతం 100-00 సూర్యలక్ష్మిషాటన్ 9 5శాతం 10-00, కెన్‌గన్ టెక్ స్టయిల్స్ 9.3 శాతం 100-00 ఆంధ్రా కాంద్రి 9.5 శాతం10-00తెలంగాణా స్పిన్నింగ్ 9.5 శాతం 10-00, విజయా స్పిన్నింగ్ 9.5 శాతం 100-00. ఆంధ్రా షాటన్ 9.3 శాతం 100-00.

రైల్వేలు:- ఎస్. ఎస్. రైల్వే 5 శాతం 210-00, ఎస్.ఎస్. రైల్వే 6 శాతం 220-00.

మద్రాసుస్టాక్ ఎక్స్ఛేంజి

మద్రాసు ఆగస్టు 5

(ముగింపు ధరలు)

కాయిదా జాబితా :-

దక్కన్ సుగర్స్:- 6-65, బ్లాహాంకెమ్ 2-20, కొచ్చిన మలబార్ 9-05, కప్పాలిడేకెమ్ కాఫీ 34-87 డాక్టర్ విద్యాలీ 8-48, పెరియకరమలై 4-68. లక్ష్మి101-00 మదుర 81-90, సౌత్ ఇండియా విస్కోస్ 118-00, తిరువాన్కూరు రేయాన్స్ 16-87, అల్యూమినియమ్ ఇండస్ట్రీస్ 17-75, అలోక్ టెక్స్‌టైల్స్ 5-92 జాల్మియా సిమెంట్స్ 18-10ఇండియా 13-00, ఇండియా సిమెంట్స్ 5-48 మెట్టూర్ కెమికల్ 10-25.

నగదుజాబితా:-

సెక్యూరిటీలు: భారత ప్రభుత్వ రుణాలు 4 1/2శాతం (1985 98-30, 4 1/2 శాతం (1986) 93-30. మద్రాసు ప్రభుత్వ రుణాలు 41 /4 శాతం (1970) 92-75. 4 1/4 శాతం (1972) 92-50 4 1/4 శాతం (1974) 91-50.

బ్యాంకులు:- ఇండియన్ బ్యాంకు 145-00, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు 101-00, సంజాత్ సేవింగ్ బ్యాంకు 24-40.

మగర్స్:- ఆంధ్రా 11-37. కాసెర 85-00 ఇ.ఐ.డి. 93-90, కె.సి.పి. 11-13 మైసూరు 11-16,

రబ్బర్స్:- కెలాని5-15 మలంకరా 25-25. రాజగిరి 32-25. వైకుంఠం 88-00.

టీ:- దేవపోలా 21-25 హైరెంజ్ బూరియా 13-39హైల్యాండ్ 15-60. వాన్ సుఖ్ 22-50 పార్క్‌సైడ్ 81-37 పిరిమేడ్ 25-65 యునైటెడ్ నీలగిరి, 20-62.

కాఫీ:- కాఫీ ల్యాండ్స్ 23-00, రాజేంద్ర 15-12.

టిన్ స్టయిల్స్:- కెంగుళూరువుటెన్స్ 251-00. బిగ్ హోమ్స్ 248-00. కొయంబత్తూరు కాటన్ 189-15 కోయంబత్తూరు పయోనీర్ 155-00, లక్ష్మి164-20. మెట్టూరు 178-00. ప్రీమియర్ 248-00. రాజలక్ష్మి 74-52. వాసంత 168-00 వెంకటేశ్ 127-76.

సిమెంట్:- ఒరిప్సా 11-66.

కెమికల్స్:- ఫ్యాక్టస్ 4-00. తిరువాన్కూరు కెమికల్స్ 17-62.

టాన్సోర్స్:- స్టాండర్డ్ మోటార్ 10-00. ట్యూబ్ ఇన్వెస్ట్‌మెంట్ 168-00.

మిశ్రమజాబితా:-

బిన్ని 245-00. కార్పొరేడమ్ 165-20. మద్రాసు రబ్బర్ 5-10. ప్యారిస్ కార్బొనరి 3-44 బ్యాటిస్ ఇండియా 117-10. కెస్టూరీస్ 90-00,యునైటెడ్ బ్రెవెరీస్ 23-75, వెస్టర్న్ ఇండియా ప్లైవుడ్ 182-00

బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి

బొంబాయి. ఆగస్టు 5

(ముగింపు ధరలు)

స్టీల్స్:- కాకా ఆర్డినరీ 158-00. ఇండియన్ బరన్ 29-20.

టెక్ స్టయిల్స్:- బొంబాయి డైయింగ్స్ 59-20. సెంట్రల్ ఇండియా 48-00, సెంచరీ మిల్స్ 542-50, ఇండియా యునైటెడ్ ఆర్డినరీ 4-32, ఇండియా యునైటెడ్ డిఫర్డ్ 0-68 కోహినూర్ 282-50. స్టాండర్డ్ 885-00, స్వదేశీ 165-00.

మిశ్రమ జాబితా:- అపోసియేటెడ్ సిమెంట్ కంపెనీ 159-75, బేలాపూర్ సుగర్ 178-50, బొంబాయి బర్మా పొతది 58-20, బొంబాయి పెట్రోల్ 1-24 ఇండియన్ కాపర్ 3-14, దేవవల్ రేయాన్స్ 421-00. హిందుస్తాన్ మోటార్స్ 16-92, ప్రీమియర్ ఆటో 76-50, ప్రీమియర్ కన్‌స్ట్రక్షన్ 214-50 సిండియా 13-43. కాకా కెమికల్ 20-68, కాకాలోకోమోటివ్ 241-50 లోలాస్ 202-50, ముకుంద్ బరన్ 14-12, భగవాన్ 145-00, కాకామిల్స్ 84-25 ఒరిప్సా సిమెంట్ 11-84 శివరాజ్‌పూర్ 16-72, కాకాఆయిల్ 48-75, కాల్ చంద్ నగర్ 136-00 విమ్‌కో 198-00,

షేర్లధరల పోకడ:- (బ్రాకెట్లలోని అంకెలు తగ్గుదలను సూచిస్తాయి).

కాకా ఆర్డినరీ 158-00. 158-50 157-50, 158-00, 159-25,(1-25). ఇండియన్ బరన్ 29-15,29-25,29-10 29-20, 29-25, (0-05) బొంబాయి డైయింగ్ 59-30, 59-30, 59-20, 59-20, 59-50. (0-30), సెంచరీ మిల్స్ 544-00, 545-50, 542-00, 542-50, 545-50 (3-00) కోహినూర్ 282-00, 288-50, 281-00 282-50, 282-50 స్టాండర్డ్ 890-00, 890-00, 884-00,885-00, 891-00 (6-00), అపోసియేటెడ్ సిమెంట్స్ కంపెనీ 159-00, 159-75, 158-50 159-75. 160-00, (0-25) బేలాపూర్ 174-00, 178-50, 178-50, 178-50, 174-00 (0-50) బొంబాయి బర్మా పొతది 53-40, 53-40, 53-20, 53-20, 53-60 (0-40) వేసవల్ రేయాన్స్ 428-00, 424-00 421-00 421-00, 426-00, 5-00) హిందుస్తాన్ మోటార్స్ 16-84, 17-04, 16-84, 16-92 16-84, (0-08 పెరుగుదల). ప్రీమియర్ ఆటో 76-20. 77-00,76-20 76-60, 76-50, ప్రీమియర్ కన్‌స్ట్రక్షన్ 215-60,215-50, 214-00 214-50, 215-00 (0-50) సిండియా 13-44, 13-52. 13-40, 13-48. 13-52, (0-04) కాకా కెమికల్ 20-76, 20-88, 20-68. 20-68. 20-84, (0-16) కాకా లోకోమోటివ్ 240-50, 243-00,240-00,241-50 242-00 (0-50) లోలాస్ 208-00, 203-00,202-00, 202-50,208-00, (0-59).

సూనె గింజల ధర

హైదరాబాదు, ఆగస్టు 5

రెడీధరలు:-

అముదాలు 152-00

అముదం 85-00

వేరుసెనగ గింజలు 200-00

వేరుసెనగ మూకె 51-00

వేరుసెనగ కేకు 50-25

యూనిట్ రేటు

బొంబాయి ఆగస్టు 5

రేపటిరోజున యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా యూనిట్ రేటు:-

అమ్మకపు రేటు 10-05.

తిరిగి కొనుగోలు రేటు 10-00.

బొంబాయిమార్కెట్

శుక్రవారం, 5-8-1966

వెండిరెడి	856-00
లవంగాలు	385-00
పుదీన	95-00
పాదరసం	7100
కర్పూరం	25-00
మిరియాలు	245-00
కొబ్బరి మూకె	46-50

మూకెగింజలు రెడి

వేరుసెనగ పెద్దవి	118-00
నిజాం	120-00
కోరమాండల్ రెడి	123-00
అవిసె చిన్నవి	87-00
అవిసె పెద్దవి రెడి	93-00
అవిసెమూకె రెడి	41-25
అముదాలు (మద్రాసీ)	74-25
అముదాలు పెద్దవి	73-25
వేరుసెనగ మూకె	50-00
అముదం (మొదటి)	36-50
అముదం(రెండవ)	33-50

నగర రేడియో కేంద్రం డైరెక్టర్ వీరభద్రరావు పదవీ విరమణ

హైదరాబాద్ ఆగస్టు 5

ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం డైరెక్టరు డాక్టర్ అయ్యగారి వీరభద్రరావు ఈనెల 31వ తేదీన పదవి నుంచి విరమించారు. డాక్టర్ రావుగారు 1938 మే 1వ తేదీన ఆకాశవాణి మద్రాసు కేంద్రంలో ఉద్యోగంలో చేరారు. ఆ తర్వాత ఆయన విజయవాడ తిరుచునాపల్లి, జాగపూర్ న్యూఢిల్లీ, పూనా అహమ్మదాబాదు బరోడా రాంచి సిమ్లా. ఆకాశవాణి కేంద్రాలలో వివిధ పదవులు నిర్వహించారు. వీటిలో చాలా కేంద్రాలలో ఆయన స్టేషన్ డైరెక్టరుగా పని చేశారు ఆయన కొంతకాలం విదేశీయుల నుద్దేశించి జరిగే వార్తాప్రసారాల విభాగంలోనూ, న్యూఢిల్లీలోని ఆకాశవాణి సిబ్బంది శిక్షణ పాఠశాలలోనూ పని చేశారు.

డాక్టర్ అయ్యగారి వీరభద్రరావు చాలా రేడియో వాటికలు వ్రాశారు. వీటిలో 'నిరుద్యోగి' 'నీడలేని మనిషి' 'సంధ్యక్త' అనే వాటికలకు మంచి ప్రచారం లభించింది. ఆయన ఇటీవల కాసిన 'తుంబా ప్రాకెట్టు'. 'వాగ్దానసాగర్ ఆనకట్ట' అనే రెండు రూపకాలు జాతీయ కార్యక్రమంలో ప్రసారం అయ్యాయి.

లోక్‌సభకు తమిళ పత్రిక క్షమాపణ

న్యూఢిల్లీ ఆగస్టు 5 (పి.టి.ఐ)

లోక్‌సభ మొదటి రోజు సమావేశాలను గురించి ప్రచురించిన ఒక వార్తకుగాను తమిళ పత్రిక "నవశక్తి" స్పీకరుకు క్షమాపణ తెలియజేసింది. సభ దీనిని ఆమోదించినది

భారత-అమెరికా విద్యాసంస్థ పట్ల ప్రజాభిప్రాయ పరిశీలనకు మంత్రి హామీ

న్యూఢిల్లీ, ఆగస్టు 5 (యు ఎన్.ఐ)

భారత-అమెరికా విద్యాసంస్థను స్థాపించే విషయంలో చర్యలు తీసుకునే ముందు పార్లమెంటులో వ్యక్తమైన ప్రజాభిప్రాయాన్ని కాలాలను ప్రభుత్వం మరింత జాగ్రత్తగా పరిశీలించగలదని విద్యామంత్రి శ్రీ చాగ్లా నేడు లోక్‌సభలో హామీ ఇచ్చారు

విద్యాసంస్థ ప్రతిపాదనకు స్వస్తి చెప్పవలసిందిగా కోరుతూ ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ ప్రవేశపెట్టిన అనధికార తీర్మానంపై మూడు గంటలపేపు జరిగిన చర్చకు సమాధానమిస్తూ శ్రీ చాగ్లా పై విధంగా అన్నారు.

ప్రతిపాదనల పరిశీలనకుగాను ఒక పార్లమెంటరీ కమిటీని నియమించాలని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ నారాయణదాస్ చేసిన సూచనను తాను ఆమోదించడానికి సిద్ధమని తీర్మాన ప్రతిపాదకుడు హిరేన్ ముఖర్జీ అన్నారు.

ఆతడినినికూడా శీఘ్రగానమ్మతించలేదు రెండుదేశాల ప్రభుత్వాలు చర్చిస్తున్న విషయాన్ని పార్లమెంటరీబోర్డు పరిశీలించడానికి వీలులేదని శ్రీ చాగ్లా వివరించారు. కాంగ్రెస్ సభ్యుని సవరణలో లక్ష్యాన్ని గ్రహించామని, తదనుగుణంగా వ్యవహరించగలమని ఆయన అన్నారు.

ఆ తర్వాత శ్రీ నారాయణ్ దాస్ తన సవరణను ఉపసంహరించుకున్నారు ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ తీర్మానం వోటింగుతో వీగిపోయింది.

కాంగ్రెస్ ఓటమితో సంఘటితంగా కృషి చేయాలని పిట్టి విజ్ఞప్తి

(ఆంధ్రభూమి విలేఖరి)

గుంటూరు, ఆగస్టు 5

"భారతదేశంలో అన్ని రాజకీయ పార్టీలకన్నా, కాంగ్రెసు దేశ విద్రోహకర పార్టీ, అది జాతీయ వ్యతిరేకపార్టీ కాన్నిచేల చదరపు మైళ్ళును దైవధారదత్తం చేయటంకన్నా, దేశ విద్రోహకర చర్య ఇంకా ఏంకావాలి, అలాంటి పార్టీని ఇంకా అధికారంలో ఉంచితే జనం ఇంకా మలమల మాడిపోతారు. ఇంకా అత్యధిక కష్టాలు అనుభవిస్తారు. తప్పదు, కనుక ప్రజాధికం జాగ్రత్త పడి, కాంగ్రెసును గద్దెమండి దింపే విషయంలో అన్ని వ్యతిరేక పక్షాలతో చేతులు కలపాలి" అని రాష్ట్ర ఎస్.ఎస్.పి. కార్యకులు, అఖిల భారత ఎస్.ఎస్.పి. పార్లమెంటరీబోర్డు సభ్యులు అయిన శ్రీ బద్రీవిశాల్ పిట్టి అన్నారు.

భారత వాణిజ్యమండలి కార్యాలయంలో శ్రీ టి. పత్తాభారాయణ అధ్యక్షతన జరిగిన సభలో ఉపన్యసిస్తూ ఆయన పై విధంగా ఉద్ఘాటించారు. అధ్యక్షవహించారు శ్రీ ఎం. పాపిరెడ్డి స్వాగత వచనాలు పలికారు.

సభాధ్యక్షులు ప్రసంగిస్తూ, అభ్యర్థిని గెలిపించడం ఎలా ఎదుర్కోవడం ప్రజలు చేయ్యగలరని, లేకపోతే వారికి ఉజ్జ్వల భవిష్యత్తు లేదని, అన్నారు. శ్రీ తమ్మలచౌదరి ప్రసంగిస్తూ, ప్రజల ప్రాథమిక హక్కులమీద దండయాత్రచేస్తున్న ఈనాటి ప్రభుత్వ పాలనలో ప్రజాస్వామ్యతత్వం ఉన్నదని కోవడం భ్రమపిప్ప పెరుగాదని దేశ రక్షణ చట్టాలను, నిర్బంధ విధానాలను విచ్చలవిడిగా ప్రతిపక్షాలమీద అమలు జరుపుచూ, ప్రజాస్వామ్యాన్ని మంటగలుపుచున్నా ఈనాటి పాలకవర్గం దేశాన్ని, సామాన్య ప్రజానీకాన్ని ఇంకా అధ్వాన్న పరిస్థితుల్లోకిదించనున్నదని, కనుక ప్రజలందరూ, ప్రజాస్వామ్య పరిరక్షణ దృష్ట్యా ఏకమై, సంఘటిత శక్తితో రాబోవు ఎన్నికల్లో కాంగ్రెసును ఓడించాలని అన్నారు.

శ్రీ బద్రీవిశాల్ పిట్టి మాట్లాడుచూ వెనుకటిరోజులు కాస్తా త్యాగులనీ, ఆ త్యాగయుగం పోయి ఈనాడు భోగయుగం వచ్చిందని, కనుక వారికి, జనం కష్టార్జితంగావడంలేదనీ, కాని ఈనాటిదుర్భర పరిస్థితులకానీకి వారు సమాధానం చెప్పే సమయ మూ ఆసన్నమవుచున్నదనీ అన్నారు. ఆయన ఇంకా అనేక విషయాలపై ప్రసంగించారు

గోహత్య నిషేధంపై త్వరలో నిర్ణయం

న్యూఢిల్లీ ఆగస్టు 5 (పిటిఐ)

గోహత్యను నిషేధించడమన్నది కేవలం రాష్ట్రాలకు సంబంధించిన విషయమైనప్పటికీ, కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో విధానానికి సంబంధించిన నిర్ణయం గైకొనదలచినదని నేడు రాజ్యసభలో విద్యామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా చెప్పారు.

అట్టి నిర్ణయం తీసుకునేవరకు ప్రభుత్వం ఈ విషయంలో ఇప్పుడు చెప్పగలిగినదేమీ లేదని ఆయన అన్నారు.

గోవధను నిషేధించాలని కోరుతూ పార్లమెంట్ భవనం ఎదుట సత్యాగ్రహం జరిపిన కొందరు పాడుపూ అరెస్టుపై తాను శాల్ అటెన్షన్ తీర్మానం తెచ్చిఉన్నానని జనసంఘ్ సభ్యుడు శ్రీ ఎ. ఎం భోర్డియా గుర్తుచేయగా శ్రీ చాగ్లా పై విధంగా తెల్పారు.

కార్పొరేషన్ సమావేశంలో గందరగోళం

(1వ పేజీ తరువాయి)

వాకౌట్ చేశారు. ఆ మీదట ప్రజాస్వామ్య సూత్రాలకు కాంగ్రెస్ పార్టీ గోరి కట్టుతున్నదని ప్రేక్షకుల గ్యాలరీలోనుండి ఒకవ్యక్తిఅరిచారు మేయర్ ఆదేశాలను వైతాళ ఆ వ్యక్తి దిక్కరించగా, ఆతనిని బలవంతంగా బైటకు తీసుకు వెళ్లాలని ఆదేశించారు తనను బలవంతంగా తీసుకువెళ్ళడానికి కార్పొరేషన్ ఉద్యోగులు దగ్గరకు వచ్చినపుడు ఆ వ్యక్తిగ్యాలరీలోనుండి లేచిపోయారు.

ఆ తర్వాత. ప్రశ్నోత్తరాలను కొనసాగించాలని మజీస్ సభ్యుడు శ్రీ సలాహుద్దీన్ చేసిన యత్నం నివలంకాగా మజీస్ సభ్యులు కూడా వాకౌట్ చేశారు.

ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ చేసిన తర్వాత, కాంగ్రెస్ సభ్యులు ఎజెండాలోని అంశాలను ఒకటి తర్వాత ఒకటి ఆమోదించడం ప్రారంభించారు. కొంతసేపటికి శ్రీ ఎ.వి.సి తిరిగివచ్చి, తనస్థానంలోనిలబడి బిగ్గరగా అధ్యక్షత రం ప్రకటించారు. ఇంతలో అంతకు ముందు వాకౌట్ చేసిన ఇతర సభ్యులు కూడా తిరిగివచ్చారు. సమావేశంలో గలభాపర్వడింది. అంతవరకు ఆమోదించిన ప్రతిపాదనలు చెల్లవని వాదోపవాదాలు ప్రారంభమైనాయి. చివరకు సమావేశాన్ని వాయిదావేశారు.

కలప దొంగరవాణా చేస్తున్న లారీజప్తు: ఐదుగురి అరెస్టు

(ఆంధ్రభూమి విలేఖరి)

భద్రాచలం, ఆగస్టు 5

ఇచ్చటకు సుమారు 80 మైళ్ళ దూరంలోగల పత్తువల్లి సమీపంలో దొంగతనంగా కలపను రవాణాచేస్తూయున్న ఒక లారీని భద్రాచలం ఫారెస్టు సర్కిల్ ఫ్లయింగ్ స్క్వాడు ఫారెస్టు రేంజి ఆఫీసరు శ్రీ ఉపేంద్రరావు, పట్టుకున్నారు. యీ తనిఖీ ఫారెస్టు కన్‌సర్వేటర్ శ్రీ వి. కె. మాథూర్ ఆధ్వర్యాన జరిగింది ముందుగా అందిన సమాచారంతో వారి కాపు లారీని పట్టుకున్నారు.

దీనికి సంబంధించిన ఐదుగురు వ్యక్తులను అరెస్టుచేసారు. రామవరం 1వ,తరగతి మునసబ్ మేజిస్ట్రేటు వారిని కస్టడీలో యుంచారు. కలపతో యున్న లారీని జప్తుచేసారు.

ముఖ్యమంత్రికి శ్రీకాకుళం జిల్లా పి.సి.సి. సభ్యుల మద్దతు

విశాఖపట్టణం, ఆగస్టు 5 (పి.టి.ఐ)

శ్రీకాకుళం జిల్లాకుచెందిన 18మంది పి.సి.సి. సభ్యులలో 15మంది ప్రదేశ్ ఎన్నికల కమిటీలో నిర్వహించిన కాంగ్రెస్ భక్తిచేయడానికి ముఖ్యమంత్రి పేర్కొన్న అభ్యర్థిని బలపర్చడానికి నిర్ణయం గైకొన్నారు.

ముఖ్యమంత్రి అభ్యర్థిని బలపర్చడానికి నిర్ణయం గైకొన్న 15మంది సభ్యులలో పి.సి.సి. కార్యదర్శి శ్రీ యల్. లక్ష్మణదాసుకూడ వున్నారు.

విశాఖపట్నం జిలాకుచెందిన 21మంది పి.సి.సి. సభ్యులలో 14మంది నిన్న ఇదే మాదిరి నిర్ణయం గైకొన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ పి. తిమ్మారెడ్డి నిన్న శ్రీకాకుళం జిల్లాలో పర్యటించి ఈమధ్యాహ్నం విశాఖపట్నానికి తిరిగి వచ్చారు.

ఇందిర హామీ

(1వ పేజీ తరువాయి)

నారాయణమూర్తి విడిగా ఇంటర్వ్యూ ప్రకటన చేస్తూ ప్రదేశ్ ఎన్నికల సంఘానికి ముఖ్య మంత్రి అభ్యర్థని బలపరుస్తున్నట్టు వచ్చిన ప్రకటనపై సంతకాలు చేసినవారిలో తన పేరును కూడా చేర్చడంపట్ల ఆశ్చర్యం ప్రకటించారు. తాను కాని, తన మిత్రులు కాని అట్టి ప్రకటనపై సంతకాలు చేయలేదని ఆయన పేర్కొన్నారు.

నెల్లూరు జిల్లా సభ్యుల ప్రకటన

నెల్లూరు జిల్లాకు చెందిన మొత్తం 22 మంది ప్రదేశ్ కాంగ్రెస్ సభ్యులలో 18 మంది ఈ రోజున ఒక ప్రకటన చేస్తూ తాము శ్రీ సంజీవ రెడ్డి-శ్రీ సంజీవయ్య వర్గాన్ని సమర్థిస్తున్నామని అన్నారు.

ముఖ్యమంత్రి సభ్యులను "తమను బలపరచమని వత్తిడి చేస్తున్నా"రని కూడా వారు ఆరోపించారు.

ఈ ప్రకటనపై సంతకాలు చేసిన వారు: శ్రీయుతులు ఎ సి సుబ్బారెడ్డి పి వెంకటస్వామిరెడ్డి కె వెంకటమబ్బులు ఆర్ దశరథరామరెడ్డి బి. బలరామిరెడ్డి. డి కేశవరెడ్డి టి రంగారెడ్డి కె. రాధాకృష్ణారెడ్డి కె వెంకటరెడ్డి పి వెంకటరెడ్డి ఎ. రామమబ్బారెడ్డి టి లక్ష్మీనరసయ్య అనం సంజీవ రెడ్డి, అల్లం కృష్ణయ్య.

ఆర్థిక మంత్రిపై హక్కుల తీర్మానం గురించి వచ్చేవారం రూలింగ్

న్యూఢిల్లీ, ఆగస్టు 5 (పి.టి.ఐ)

కేంద్ర ఆర్థికమంత్రి సచిన్ చౌధురిపై శ్రీ మధులిమాయె తెచ్చిన హక్కుల తీర్మానంపై వచ్చే వారంలో రూలింగ్ ఇవ్వగలనని స్పీకర్ శ్రీ హుకుమ్‌సింగ్ నేడులోక్‌సభలో ప్రకటించారు.

శ్రీ మధులిమాయె నేడు తన తీర్మానానికి సంబంధించిన కొన్ని అంశాలను వివరించడానికి ప్రయత్నించగా స్పీకర్ ఇందుకు అనుమతించలేదు. స్పీకర్ ఆదేశాన్ని కాదని శ్రీ మధులిమాయె ప్రసంగించడానికి ప్రయత్నించారు కాని తుదకు స్పీకర్ ఆదేశాన్ని పాటించి తన ప్రయత్నాన్ని విరమించుకున్నారు.

అంతకుపూర్వం ఆర్థిక మంత్రి ప్రసంగిస్తూ లోగడ తాను లోక్‌సభలో చేసిన ప్రసంగాన్ని సరియైన విధంగా అవగాహన చేసుకొనక పోవడంవల్లనే సభాహక్కులకు భంగం కల్గిందని భావిస్తూ ఈ విధంగా తీర్మానం ప్రతిపాదించారని భావిస్తున్నానని అన్నారు.

ఆదివారంనాడు ప్రధాన మంత్రి రేడియో ప్రసంగం

న్యూఢిల్లీ, ఆగస్టు 5

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ ఈ నెల 7వతేదీ రాత్రి 8-30 గంటలకు జాతినుద్దేశించి ఆకాశవాణి నుండి ప్రసంగిస్తారు. ఆకాశవాణి ప్రాంతీయ కేంద్రాలు శ్రీమతి ఇందిరాగాంధీ ప్రసంగం ప్రాంతీయ భాషానువాదాలను ప్రసారం చేస్తాయి.

బ్లాక్ మార్కెట్‌దార్లపై చర్యలను గురించి రోజువారీ నివేదికలు

రాష్ట్రాలకు కేంద్రప్రభుత్వం ఆదేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 5 (పి.టి.ఐ)

నిత్యావసర వస్తువులను అక్రమంగా నిల్వచేసే వ్యాపారులు, బ్లాక్ మార్కెట్ వ్యాపారస్తులపై గైకొంటున్న చర్యలను గురించి పక్షాలకు రోజు నివేదికలు పంపాలని కేంద్రప్రభుత్వం రాష్ట్రాలను కోరింది.

నిత్యావసర వస్తువులు పరవమైన ధరకు పరపరా జరిగేటట్టు చూడడానికి ప్రభుత్వం వివిధ చర్యలు గైకొంటున్నది.

మార్వాడీ మౌల్డింగ్ ఫ్యాక్టరీలో టెలిగ్రాఫ్ తీగచుట్టలు లభ్యం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 5

కపాలట్టలోగల మార్వాడీ మౌల్డింగ్ ఫ్యాక్టరీపై సి. పి. యస్ వారు గత మంగళవారంనాడు హఠాత్తుగా దాడి జరపగా 2500 కిలోగ్రాముల రాగితీగ చుట్టలు దొరకాయి.

టెలిగ్రాఫ్ శాఖకు అక్రమంగా కలిగి ఉన్నారన్న చేరపై ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా కేసులు పెడుతున్నారు.

కాన్సర్ వ్యాధిని అదుపు చేయడానికై ప్రజలలో ఆరోగ్యసూత్రాల ప్రచారం

కేంద్ర ఆరోగ్యమంత్రి సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఆగస్టు 5

కాన్సర్ వ్యాధి లక్షణాలను ప్రజలు మొదట్లోనే తెలుసుకొనడానికి వీలుగా వారికి ఈ వ్యాధికి సంబంధించిన అన్ని విషయాలు తెలియచెప్పవలసిన అవసరం ఎంతైనా వున్నదని కేంద్ర ఆరోగ్య మంత్రి డాక్టర్ సుశీలానయ్యర్ నేడు ఇక్కడ అన్నారు.

కాన్సర్ వ్యాధి లక్షణాలున్నట్టు అనుమానం కలిగినవే (ప్రజలు) వైద్యుని వద్దకు వెళ్ళి ఆయన సలహా పొందవలసిన అవసరతను కూడా వారికి తెలియచేయాలని ఆమె చెప్పారు

కాన్సర్ వ్యాధిని అదుపుచేయడానికై ప్రజలకు ఆరోగ్య సూత్రాలను బోధించవలసిన అవసరమున్నట్టు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమం అయ్యవరంగా అమలు జరిగితే ప్రజానీకం కాన్సర్ వ్యాధి లక్షణాలను గమనించడానికి వ్యాధి నివారణకు వలసిన చర్యలు గైకొనడానికి ఈ సందర్భంలో వైద్యునిని సంప్రదించి ఆయన సలహా పొందాలన్న ఉద్దేశ వారికి కలగడానికి వీలౌతుందన్న అభిప్రాయాన్ని కేంద్ర మంత్రి డాక్టర్ సుశీలానయ్యర్ వ్యక్తంచేసారు.

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పైథెపీ ఇండియా ఆయుర్వేదాన ఉస్మానియా వైద్య కళాశాలలో ప్రీ కాన్సర్ వైద్యానికైన మూడురోజుల గోష్ఠిని కేంద్ర ఆరోగ్యమంత్రి డాక్టర్ సుశీలానయ్యర్ నేడు ప్రారంభిస్తూ ఈ విషయాలను తెలియచేసారు. ఈ గోష్ఠికి దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన సుమారు 40మంది ప్రతినిధులు హాజరైనారు.

కేంద్ర మంత్రి డాక్టర్ సుశీలా నయ్యర్ ప్రసంగిస్తూ పొగాకు మొదలైన వాటిని ఉపయోగించడంవల్లనే కాన్సర్ వ్యాధి వస్తున్నదనీ ఈ వ్యాధికి లోనుకాకుండావుండడానికి పొగాకుఆలపాటు ఉన్న వారు ఆ అలవాటుకు స్వస్తిచెప్పాలన్నారు. పొగాకు, తాంబూలం, పాన్ ఉపయోగించేవారికి వీటివల్లనే కాన్సర్ వ్యాధి వస్తుందన్న విషయం తెలియదని ఆమె చెప్పారు. కాన్సర్ వ్యాధి అంకురంలో వున్నప్పుడే దానినిగుర్తించడానికి వ్యాధి నిరోధానికి వలసిన చర్యలను కేంద్ర ఆరోగ్య మంత్రి ప్రస్తావించారు.

తర్వాత ఆమె వైద్య విద్యాభివృద్ధికి సంబంధించిన ఇండియన్ అసోసియేషన్ రాష్ట్రాలకు ప్రారంభోత్సవం చేశారు

ఉస్మానియా మెడికల్ కాలేజీ మెడిసిన్ హిస్టరీ విభాగం మాజీ డైరెక్టర్ డాక్టర్ డి. వి. సుబ్బారెడ్డి సంపాదక త్వాన హిస్టరీ ఆఫ్ మెడిసిన్ పై తయారైన మూడు మోనోగ్రాఫ్‌లను కేంద్రమంత్రి డాక్టర్ నయ్యర్ ఆవిష్కరించారు.

గోష్ఠి ప్రారంభోత్సవ సభకు రాష్ట్ర ఆరోగ్య మంత్రి శ్రీ వెంకటరామ ప్రసాద్ అధ్యక్షత వహించారు

అంతకు ముందు రాష్ట్ర

మరమగ్గాలు ఫలితంగా చేనేత కార్మికులు ఉపాధి కోల్పోయే ప్రమాదం

తూప్రాన్ సభలో కొండా లక్ష్మణ్ హెచ్చరిక

తూప్రాన్, ఆగస్టు 5

ఆంధ్రదేశంలో బట్టలకు ప్రజానీకానికి చేనేత పరిశ్రమ జీవనోపాధి కల్పిస్తుందని ఇంతవరకు మూడు లక్షల మగ్గాలను సహకార పరిధిలోకి తీసుకొనడమైనదని రిజిస్ట్రార్ జ్యాకబ్ జారీ అంచనా ప్రకారం ప్రతి మగ్గానికి ఐదు వందల రూపాయల పెట్టుబడి అవసరమని, ప్రభుత్వం ఇచ్చిన ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని కొన్ని చేనేత సహకార సంఘాలు కొన్ని వేల రూపాయల రిజర్వు నిధులను పోగు చేసుకొని ఆశోదేకంగా అభివృద్ధి పొందిస్తున్నాయని ప్రముఖ చేనేత సహకార పరిశ్రమ కార్యకర్త శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ యు.డి.ఎల్.ఎ. మరమగ్గాల చేనేత సహకార సంఘం కార్యక్రమ సమీక్ష సమయం లో చేనేతగ్గాలపై జీవిస్తున్న వారికి భవిష్యత్తు లేదు. కాబట్టి ఈ తరం చేనేత యువకులకు కనీస విద్యార్హతలు కల్పించి పారిశ్రామిక పరిజ్ఞానం అలవరచి, ఉద్యోగావకాశాలు కల్పించే మార్గాన్వేషణ చేయాలి భవిష్యత్తులో చేనేత వృత్తిపై ఆధారపడేవారికి జీవనవృత్తి లభించుటే దుర్లభం అని కూడా ఆయన హెచ్చరించారు.

సహకార కార్యకర్తలు, ఆర్థిక పోషకత లేని చేనేత సహకార సంఘాలకుండి జీవనత్వంగా కాకూడదనాలు చేసి కరించి, వారిని సహకార మాలు మిలుకు సమకూర్చి, సంఘటితమైనటువంటి కార్యక్రమాలను స్థాపించి చేనేత విజ్ఞానాన్ని శ్రీ కొండా లక్ష్మణ్ తీవ్రంగా ఖండించారు.

తొలుత మెదక్ జిల్లా చేనేత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ వి. రామచంద్రం బి.ఎ యల్.బి. సహకార పరిశ్రమ కరణాన్ని వివరించారు. శ్రీ వి. వెంకటనర్సయ్య కార్యదర్శి నివేదికను సమర్పించారు

తరువాత ఈ దిగువ వ్యక్తులు మాతృత కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవముగా ఎన్నికైనారు.

అధ్యక్షులు: శ్రీ యస్. మల్లయ్య

ఉపాధ్యక్షులు: శ్రీ సర్దం రాజయ్య

కార్యదర్శి: శ్రీ వి. వెంకటనర్సయ్య

కోశాధికారి శ్రీ వి. కాలయ్య ఇంకా అరుగురు కార్యవర్గ సభ్యులను కూడా ఎన్నుకున్నారు.

సంఘ కార్యదర్శి శ్రీ వి. వెంకటనర్సయ్య కృతజ్ఞత తలతో సభ ముగిసినది.

"అణచివేత చర్యలు"పై దేశవ్యాప్త ఉద్యమం

అతివాద కమ్యూనిస్టుపార్టీ పోలిట్ బ్యూరో నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 4 (పి టి ఐ)

ప్రభుత్వం అనుసరిస్తున్న అణచివేత విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉద్యమం అరంభించాలని అతివాద కమ్యూనిస్టుపార్టీ పోలిట్ బ్యూరో నిర్ణయించింది.

మూడురోజులపాటు ఇక్కడ జరిగిన పోలిట్ బ్యూరో సమావేశాలు గతరాత్రి ముగిసాయి.

రక్షణచట్టం సవరణబిల్లు, అక్రమ చర్యల నిరోధకబిల్లులను రూపొందించడం మొదలైన ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలవల్ల ప్రజల అగ్రహం మరింత హెచ్చుతుందని ప్రభుత్వాన్ని పోలిట్ బ్యూరో హెచ్చరించింది.

శ్రీయుతులు వంబూరి పాద్, బసవపున్నయ్య ఉత్తర యులూ పేరు పత్రికావిలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ పోలిట్ బ్యూరో నిర్ణయాలను ప్రకటించారు.

ఎన్నికల సర్దుబాట్లకు వీరు కామ ప్రజలు ఇటీవల అంగీకారానికి రావడం పట్ల హర్షం ప్రకటిస్తూ, ఆ ఒప్పందం అనుభవిత మితవాద కమ్యూనిస్టుపార్టీ చిక్కులు కల్పించడం పట్ల పోలిట్ బ్యూరో విచారం ప్రకటించింది.

ప్రభుత్వ నిర్బంధ విధానాలు

ప్రధానికి నంబూద్రిపాద్ నిరసన

న్యూఢిల్లీ, ఆగస్టు 5 (పి.టి.ఐ)

అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఇ. ఎమ్. ఎస్. నంబూద్రిపాద్ నిన్న ప్రధాని ఇందిరాగాంధీని కలుసుకొని, "ప్రభుత్వం గైకొంటున్న నిర్బంధ చర్యలపై" తమ పార్టీ అభిప్రాయాలను తెలియచేశారు.

అతివాద కమ్యూనిస్టుపార్టీ పోలిట్ బ్యూరో గత మూడు రోజులుగా సమావేశమై వివిధ రాష్ట్రాలలోని ప్రజా ఉద్యమాలను ప్రభుత్వం గైకొన్న చర్యలను చర్చించింది.

రక్షణచట్టం సవరణబిల్లు, న్యాయ విరుద్ధమైన చర్యల నివారణబిల్లు పట్ల తమ పార్టీ తీవ్ర నిరసనను ప్రధానికి తెలిపినట్లు శ్రీ నంబూద్రిపాద్ చెప్పారు.

జనతా పరిషత్‌కు చెందిన మరో కార్యకర్త అరెస్టు

అహమదాబాద్, ఆగస్టు 5 (పిటిఐ)

జనతా పరిషత్‌కు చెందిన మరో కార్యకర్త సధూసింగ్ ఇందర్ సింగ్ పోలీసులు చేట ఉదయం అరెస్టుచేశారు. శ్రీ సధూసింగ్ కూడా మునిసిపల్ కార్పొరేటర్ కాయన అరెస్టుతో ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం క్రింద అరెస్టు చేసిన జనతా పరిషత్ కార్యకర్తల సంఖ్య 40 అయినది.

బెనారస్ యూనివర్సిటీ తరగతులు 16 నుంచి పునః ప్రారంభం

న్యూఢిల్లీ, ఆగస్టు 5 పిటిఐ

విద్యార్థుల ఆందోళనమధ్యపురస్కరించుకొని మూసివేసిన బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో తరగతులను ఈనెల 16 నుంచి దశల వారీగా తిరిగి ప్రారంభిస్తారు. ఆగస్టు 29 నాటికి అన్ని తరగతులు తిరిగి ప్రారంభమౌతాయి.

కేంద్ర విద్యామంత్రి శ్రీ యం. సి. చాగ్లా నిన్న పార్లమెంటులో ఈ విషయం ప్రకటించారు.

చైనా, పాకిస్తాన్లతో నిర్బంధ ఒడంబడిక కుదుర్చుకోవాలట

మితవాద కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి సూచన

సిమ్లా, ఆగస్టు 5 (యు.ఎన్.ఐ)

సరిహద్దు వివాదాల పరిష్కారం కోసం చైనాతోను పాకిస్తాన్‌తోను ఇండియా నిర్బంధ ఒడంబడిక కుదుర్చుకోవాలని మితవాద కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రరాజేశ్వరరావు భారత ప్రభుత్వానికి సూచించారు.

కాశ్మీర్‌లో యుద్ధవిరమణ రేఖనిని అంతర్జాతీయ సరిహద్దుగా చేయాలని ఆయన అన్నారు.

కేరళ, బెంగాల్ ఒరిస్సా వంటి రాష్ట్రాలలో వామపక్షాలు సమైక్యంగా మిలి ఎన్నికలలో పోటీచేసి కాంగ్రెసును అధికారంనుండి తొలగించడం మంచిదం కాగలదనికూడా ఆయన అన్నారు.

ప్రజలకోర్కెల అంగీకారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చుటకు తమ పార్టీ దశమాత్రి కార్యక్రమాన్ని రూపొందించినట్లు ఆయన తెలిపారు.

సెప్టెంబరు 1న పార్లమెంటు ఎదుట కారిస్తున్న ప్రదర్శన అరిపి ప్రస్తుత ప్రభుత్వం రాజీనామా చేయాలని కోరగలమని కూడా ఆయన ప్రకటించారు.

అమెరికాలో ఉక్కు ధరలు పెంచుతూ ప్రకటనలు

వాషింగన్, ఆగస్టు 5 (రాయిటర్)

అమెరికాలోని ప్రధానమైన ఉక్కు కంపెనీలన్నీ యీనెల 10వ తేదీ నుండి అమలులోకి వచ్చేవిధంగా కొన్ని రకాల ఉక్కు ధరలు పెంచారు.

ధరలు పెంచవద్దనే జాన్సన్ విజ్ఞప్తిని కంపెనీలు పెడచెవిని పెట్టినవి, ఈ చర్య కేవలం కార్యభారరహితమైనదని వైట్ హౌస్ అధికారులు వ్యాఖ్యానించారు.

ఉక్కుతో తయారైన వస్తువుల ధరలను మూడు శాతాన్ని లోపున పెంచుతూ యీ కంపెనీలు ప్రకటనలు చేసాయి.

విజయవాడ కౌన్సిల్‌కు సంజాయిషీ నోటీస్‌పై తాత్కాలిక సైడ్ ఉత్తర్వు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ, ఆగస్టు 5

విజయవాడ మునిసిపల్ కౌన్సిల్‌ను ఎందుకు రద్దు చేయరాదో తెలియచేయవలసినదిగా జారీ చేసిన సంజాయిషీ నోటీసుపై తదుపరి చర్యలు గైకొనవద్దని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ విజయవాడ మునిసిపల్ మేజిస్ట్రేట్ తాత్కాలిక సైడ్ ఉత్తర్వు జారీ చేశారు. కౌన్సిలర్ శ్రీ బత్తారావు దాఖలు చేసిన పిటిషన్‌ను సెప్టెంబర్‌కు వాయిదా వేసారు. సైడ్ ఉత్తర్వులను తదితి ద్వారా ప్రభుత్వానికి తెలియచేశారు.

రూపాయివిలువ తగ్గింపు ఫలితంగా ధరల పెరుగుదల

జగ్జీవన్‌రామ్ ఒప్పుకోలు

జైపూర్, ఆగస్టు 5 (పిటిఐ)

రూపాయివిలువ తగ్గింపు అనంతరం, నిత్యావసరాలు కొన్ని వస్తువులధరలు పెరిగాయని కేంద్ర కార్మికమంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్ నిన్న ఇక్కడ అన్నారు.

ధర్మతేజపై విచారణ సెప్టెంబరు 12కు వాయిదా

న్యూఢిల్లీ, ఆగస్టు 5 (పి.టి.ఐ)

జయంతి షిప్పింగ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ జయంతి ధర్మతేజపై దాఖలు చేసిన కేసువిచారణకు ఢిల్లీ ఫుట్‌పాత్ సబ్‌జడ్జి సెప్టెంబరు 12వ తేదీ నిర్ణయించారు. ఈలోపల ధర్మతేజ స్టేట్ బ్యాంకు నుండి తన పేర నిల్వవున్న డబ్బును తీసుకోరాదన్న లోగడవిధించిన ఇంజక్షన్ ఉత్తర్వు అట్లాగే కొనసాగుతుంది. కేసువిచారణ నేడు జరగవలసింది కాని డాక్టర్ తేజ హాజరు కానందున వాయిదా వేయవలసి వచ్చింది.

డాక్టరు తేజ జయంతిషిప్పింగ్ కంపెనీ పేర జరిపిన నష్ట మిత్యులవిషయంలో 12 లక్షల డాలర్లు (పస్తుత విలువ ప్రకారం 90 లక్షల రూపాయలు) అప్పు తెచ్చారు. అందులోనుండి 8,64,000 పౌండు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (లండన్)లో తన పేర జమకట్టారు. ఆమొత్తంలోనుండి 22 లక్షలు యిదివరకే తీసుకున్నారు తక్కిన మొత్తం తీసుకోకుండా కోరు ఇంజక్షన్ ఉత్తర్వు జారీ చేసింది.

శంషాబాద్‌లో ఐ. సి. ఎస్. డబ్ల్యు. శాఖ ఎన్నికలు

శంషాబాద్, ఆగస్టు 5

ఇండియన్ కాన్ఫెడ్ ఆఫ్ సోషియల్ వర్క్ సభ శంషాబాద్‌లో జాతీయ సామాజిక అధ్యయనం జరిగినది. 1966-67 సంవత్సరానికి ఉపదేశకులవారు మరియు కార్యవర్గంగా ఎన్నికైనారు.

కాంబర్ హుసేన్ అధ్యక్షులు, ఎస్. ముత్యాల్ రెడ్డి ఉపాధ్యక్షులు, ఎస్. భారతి కార్యదర్శి, సి. ప్రభాకర్ రెడ్డి కోశాధికారి, జి. ఈశ్వర్, యాకూబ్ అలిఖాన్, జి రాంగోపిందర్, సయ్యద్ హుసేన్, జి అనంతయ్య, ఎ. హమీద్, యస్. యస్. వెంటయ్య, కమిటీ సభ్యులు.

Printed by K. R. Pattabhiram B.A. for the Proprietors of the Deccan Chronicle Press 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal M.E.E. Editor: Gora Sastry.

మంత్రుల తప్పిదాలకు భూతలింగం బాధ్యుడని చిత్రించే యత్నం

కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారుల అభిప్రాయం

న్యూఢిల్లీ, ఆగస్టు 5 (యు.ఎన్ ఐ)

కేంద్ర ఉక్కు పరిశ్రమశాఖకు ఇదివరలో కార్యదర్శిగా పనిచేసిన శ్రీ భూతలింగం నియమమై తెలిసేసిన రక్షణ ఉద్యోగుల గౌరవ ప్రతిష్ఠలకు భంగం కలిగించడమే కాక జాతి నైతిక స్థైర్యాన్ని సైతం దెబ్బతీసిందని కేంద్ర సచివాలయంలోని ఉన్నతాధికారులు భావిస్తున్నారు.

ఈ వ్యవహారంపై జరిపిన అభిప్రాయ సేకరణలో పై విషయం వ్యక్తమైనది.

తమ పై హోదాలో అరోపణలు చేయటం జరుగుతున్నదని తాము సమాధానం చెప్పేందుకు అవకాశమే లేదని వారు పేర్కొన్నారు.

అరుగురు కార్యదర్శులు ముగ్గురు అడిషనల్ కార్యదర్శులు 11 మంది సంయుక్త కార్యదర్శుల అభిప్రాయాలను సేకరించడం జరిగింది

శ్రీ భూతలింగం విదేశాలలో దౌత్యాధికారిగా నియమితులు కావటం పట్ల మాత్రమే హోమ్ మేంటులో అత్యంతరం తెలుపుతున్నారు కాని ఆర్థిక శాఖలో ఆయన ఉద్యోగిగా కొనసాగటం పట్ల కాదని, అది అత్యర్థకరమైన వైఖరి అని ఒక కార్యదర్శి అన్నారు

భూతలింగంపై వచ్చిన అరోపణల దర్యాప్తు జరిగిందనీ, ఆయన నిర్దోషి అని మూల విచారణలో స్పష్టపడిందని, పలువురు అధికారులు వాదించారు

బహుశా కొందరు మంత్రులు చేసిన తప్పిదాలకు, శ్రీ భూతలింగం పై కార్యత రుద్దుతున్నారనికూడా ఇద్దరు కార్యదర్శులు వాదించారు.

ఈవ్యక్తి దూషణావరణ కొనసాగే పక్షంలో ప్రభుత్వోద్యోగులు, గౌరవ ప్రదంగా, స్వేచ్ఛగా పనిచేయటం కష్టసాధ్యం కాగలదని వారు ఆందోళన వ్యక్తంచేశారు.

బొంబాయిలో లలితా శాస్త్రికి అఖండ స్వాగతం

బొంబాయి ఆగస్టు 5 పిటిఐ

శ్రీమతి లలితా లాల్ బహదూర్ శాస్త్రి ఢిల్లీనుండి బ్రెయిన్‌లో కేడిక్కడకు వచ్చారు. ఆమె నగరంలో కాలుగుర రోజులపాటు ఉంటారు.

ఉన్నత విద్యను ఉమ్మడి జాబితాలో చేర్చే ప్రతిపాదనకు స్వస్తి

కేంద్ర విద్యామంత్రి చాగ్లా సూచన

న్యూఢిల్లీ ఆగస్టు 5 (పి టి ఐ)

ఉన్నత విద్యను ఉమ్మడి జాబితాలో చేర్చాలన్న ప్రతిపాదనకు ఇష్టం లేకున్నా వ్యక్తి చెప్పక తప్పట్టు లేదని కేంద్ర విద్యామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా పేడు రాజ్యసభలో మాట్లాడుతూ అన్నారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఇదమిత్థంగా నిర్ణయం గైకొనలేదని కూడా ఆయన తెలిపారు

రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేక దృష్ట్యా ప్రతిపాదనకు స్వస్తి చెప్పినట్లేనా అని శ్రీ ఎస్. ఎస్. మరిప్పామి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఒక్క పంజాబ్ మాత్రం ప్రతిపాదనను సమర్థించినదని అంధ్ర, గుజరాత్, కేరళ, మద్రాస్, మహారాష్ట్ర, మైసూరు, ఒరిస్సా, యు.పి. పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు వ్యతిరేకత తెలియచేశాయని ఇతర రాష్ట్రాలు ఇంకా సమాధానం పంపలేదని ఆయన తెలిపారు. రాష్ట్రాలను ఒప్పించవానికి బాయక్కులు (బయత్నించినా సమేమిరా అంగీకరించలేదని ఆయన అన్నారు.

తక్కిన రాష్ట్రాలు కూడా అభిప్రాయాలు తెలిపితే నిర్ణయం గైకొనవచ్చునని ఇటీవల విద్యామంత్రుల సమావేశంలో చెప్పానని కూడా ఆయన తెలిపారు,

ప్రతిపాదనను రాష్ట్రాలు ఎందుకు వ్యతిరేకిస్తున్నాయని శ్రీ లోక్ నాథ్ మిశ్రా ప్రశ్నించగా అదిశారమున్న ప్పుడు వదలుకోవడం ఇష్టముండదుగా అని శ్రీ చాగ్లా అన్నారు.

నిర్దోషులుగా తేలిన వారి పేర్లనుకూడా ప్రకటించాలి

సి బి ఐ దర్యాప్తు పద్ధతిపై రాజ్యసభలో సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 5 (పి.టి.ఐ)

సి. బి. ఐ దర్యాప్తుల అనంతరం నిర్దోషులుగా పదలివేసిన అధికారుల గౌరవం కాపాడటానికై ఆవివరాలన్ని బహిరంగంగా తెలియచేయాలనే సూచనకు దేశీయ వ్యవహారాలసహాయమంత్రి శ్రీ జె. ఎల్ పాధి నేడు రాజ్యసభలో అంగీకరించారు. శ్రీయుతులు ఎ. డి మణి, డాక్టర్ చంద్రశేఖర్, ప్రస్తుతంలో యీ విధంగా తెలియచేయడం లేదనే విషయాన్ని మంత్రిదృష్టికి తీసుకు వచ్చారు.

సి. బి. ఐ. దర్యాప్తు జరుపుతున్న కేసులలో అధికారాగంత్రకింద సాయి అధికారుల అనుమతికి సంబంధించినవి మాత్రమే సమాధానమనుమతిరస్కరించారు. గెజిటెడ్ అధికారులకు సంబంధించిన 11 కేసులను సి. బి. ఐ ఇప్పుడు దర్యాప్తు జరుపుతున్నదని ఆయన అన్నారు.

సి బి ఐ. దర్యాప్తు జరిపిన కేసులలో 80 శాతం శిక్షలుపడ్డాయని ఆయన అన్నారు.

మంత్రులు, కేంద్ర ప్రముఖవ్యక్తులకు కూడా సంబంధించిన కేసుల విషయాలలో చట్టాలను కచ్చితంగా అమలు పరచవలదని సి. బి. ఐ. కి ఆదేశాలు జారీచేయాలనే శ్రీ లోకనాథ్ మిశ్రా అరోపణను శ్రీ పాధి ఖండించారు.

బాలికలు బాలురు వెంటనే చేరండి
మినర్వా ట్యుటోరియల్ కాలేజ్
అప్పర్ గంజ్, సోల్ బంగళా హైదరాబాద్
ప్రియు సి 1వ తరగతి 1966 నుండి మెట్రిక్ 1967 వార్షిక పరీక్షకు ఆంధ్ర మెట్రిక్, ఉస్మానియా హెచ్. యస్. సి మెట్రిక్ పరీక్షలకు బోధించా బాచలు: ఇంగ్లీషు ఉర్దూ తెలుగు హిందీ
ఇరగతులకు స్వయంగా హాజరై లేదా బోధన ట్యూషన్ వ్యాకరణాలు అఖిలియేషన్ వ్యాకరణాలు పరీక్షలకు హాజరుకావచ్చు.
ప్రాస్పెక్టస్ తదితర వివరాలు: 80 పైసలు ఫోన్. నెం 47818
సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 8 గంటలవరకు సంప్రదించవచ్చు

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

కలప వేలము ప్రకటన

ఇందు మూలముగా సమస్త జనులకు మరియు సహాయార్థకు తెలియుటది ఏమనగా అటవీశాఖద్వారా కొట్టబడిన మేలురకము చేకు మరియు ఇతరజాతుల కలప యీ దిగువ తెలుపబడిన ప్రభుత్వపు డిపోలో బహిరంగముగా వేలము వేయబడును.

డిపో పేరు	వేలము తేది	సమయము	మణపుటకు
వరంగల్	16-8-66	9 ఉదయం	5000
సుబేదారి			140-00

సం. డి. వి. రావు.
జిల్లా అటవీశాఖాధికారి కార్యాలయము
వరంగల్.

for WEDDINGS & ALL OCCASIONS
beautiful latest SAREES at FASHIONS
PARK LANE PHONE: 72258 SECUNDERABAD



ఆకాశవాణి

ఆదివారం 7-8-1966

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోహెర్జ్)

ఉ 6.00 వందేమాతరం, కార్యక్రమ వివరణ 6-10 భక్తిరంజని (విజయవాడ మండి రిలే) 6-40 అంగ్లములో వార్తలు 6-45 రూపకములావళి 6-50 వాద్యగోష్ఠి నిలయ విద్వాంసులు 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత శిక్షణ 7-30 అమరవాణి (విజయవాడమండి రిలే) 7-45 రవీంద్ర సంగీత్ 8-00 అంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 సంగీతామృతం 9-00 వాతావరణ మార్పు, 10-00 మరాటీ లోకులకు 10-30 కన్నడ లోకులకు 11-00 ప్రసార సమాప్తి.

మ 12-30 బచ్చోంకేలియే 1-00 రంగవల్లి 1-30 అంగ్లములో వార్తలు 1-40 చిత్రపటి 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ మార్పు, 2-10 ఉర్దూలో వార్తలు 2-20 కాలవిభాగ 3-00 పాండవ వనవాసం రేడియో నాటిక సంగీత చిత్రం 4-00 ప్రసార సమాప్తి.

సా 5-30 స్థానిక ప్రకటనలు 5-35 విజయవాడ వలె 6-00 అంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ) (హైదరాబాద్, కడపలు మాత్రమే) 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 ముఖ్య ప్రకటనలు, విరామసంగీతం 6-30 వ్యవసాయిక విషయాలు 7-00 తెలుగులో వార్తలు 7-15 రామబాణం సంపారం సీరియల్ రూపకము 7-30 సమస్యా పూరణం (విజయవాడ మండి రిలే) 7-45 గీతాంజలి పద్యపఠనము అచంట జానకిరామ్ 7-55 విరామ సంగీతం 8-00 మద్రాస్ వలె 8-15 ఈమాసపుపాట కార్ బా శ్రీనివాసన్, పాపిత్రిచేలి 8-20 నగర జాబి, నగర లోకులకు 8 30 చిత్రసీమ 9-00 అంగ్లములో వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 ప్రసంగం (ఉర్దూ) 9-40 లోకులకు ఉత్తరాలపు జవాబులు (ఉర్దూ) 9-45 మధ్య బాటిక (గూరు నవల ఆధారంగా) 10-15 సుబద్ధ సంగీత్ ఎస్. బి. జేకే పాండే 10-35 వాతావరణ మార్పు, జనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

కడప

333.3 మీ (900 కిలోహెర్జ్)

సా 5-30 నుండి రా 10-35 వరకు

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోహెర్జ్)

సా 5-30 నుండి రా 10-35 వరకు

89.42 మీ (3355 కిలోహెర్జ్)

(హైదరాబాద్ మాత్రమే)

3-00 హైదరాబాద్ ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

49.42 మీ (6120 కిలోహెర్జ్)

3-00 హైదరాబాద్ ఎ వలె 9-00 వాతావరణ మార్పు, ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోహెర్జ్)

(హైదరాబాద్ మాత్రమే)

మ 12-30 హైదరాబాద్ ఎ వలె 1-00 హైదరాబాద్ ఎ వలె 2-10 వాద్యసంగీతం 2-20 హైదరాబాద్ ఎ వలె 4-00 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోహెర్జ్)

సా 5-30 హైదరాబాద్ ఎ వలె 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ ఎ వలె 9-30 విశ్రాంతి సంగీతం (ఢిల్లీ మండి రిలే) 9-45 విజయవాడ వలె 10-30 హైదరాబాదు ఎ వలె 10-58 వాతావరణమార్పు, జనగణమన ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోహెర్జ్)

ఉ 6-00 వందేమాతరం, తులో దయం ప్రసారవిశేషాలు 6-10 భక్తిరంజని చాళరథి శతకం రామదాసు కీర్తనలు 6-40 అంగ్లములో వార్తలు 6-45 మాతృ ముఖావళి 6-50 బజారు ధరలు 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత శిక్షణ (సీనియర్లకు) 7-30 అమరవాణి 8-00 అంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 బొమ్మరిల్లు 9-15 ప్రసార సమాప్తి.

మ 12-30 పప్పులపాటి లక్ష్మీనారాయణ 1-00 తరగవల్లి (హైదరాబాద్ మండి రిలే) 1-30 అంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ మార్పు, ప్రసార సమాప్తి.

3-00 హైదరాబాదు వలె 4-00 ప్రసార సమాప్తి.

సా 5-30 స్థానిక ప్రకటనలు 5-35 పశువులకు హారికళా కాలక్షేపం 6-00 అంగ్లములో వార్తలు 6-05 వాద్య బృందం 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 ముఖ్య ప్రకటనలు, విరామ సంగీతం 6-30 వంటకాలు 7-00 తెలుగులో వార్తలు 7-15 దీక్ష 7-30 సరవినోదిని, సమస్యా పూరణం 7-45 మనవిజ్ఞాపి ప్రసంగం రవీంద్రుని పద్యాలు ముఖ ప్రతిక 8-00 చిత్రతరంగిణి 8-15 హిందీలో కార్యక్రమం 8-30 ఉప్పులపాటి లక్ష్మీనారాయణ 9-00 అంగ్లములో వార్తలు 9-20 విరామసంగీతం 9-30 ఢిల్లీ మండి రిలే 9-45 కోకా సత్యవతి వీణ 10-30 అంగ్లములో వార్తలు 10-35 జనగణమన ప్రసార సమాప్తి.